


https://www.sreechakranews.com

# శ్రీచక్ర




సంపుటి 10 | సంచిక 339 | కర్నూలు | శుక్రవారం జనవరి 09 2026

SREECHAKRA TELUGU DAILY

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## డ్వాక్రా బజార్‌లో హల్వా రుచి చూసిన బాబు



గుంటూరు,జనవరి8(శ్రీచక్ర) : గుంటూరు నగర శివారులో సరస్ ప్రదర్శన – అఖిల భారత డ్వాక్రా బజార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పరిశీలించారు. ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం స్వయంగా పరిశీలించారు. ఒక స్టాల్‌లో ఏర్పాటు చేసిన మాడుగుల హల్వా రుచి చూసి.. టేస్ట్ బాగుందని నిర్వాహకులను అభినందించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను సీఎం ఆసక్తిగా తిలకించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పొదుపు సంఘాలకు నేరుగా రుణసదుపాయం

### ఏపి మహిళలు అద్భుతంగా పనిచేస్తున్నారు
### సరస్ మేళాలో సిఎం చంద్రబాబు





గుంటూరు, జనవరి 8(శ్రీచక్ర) ఆన్‌లైన్‌లోనే పొదుపు సంఘాలు రుణాలు తీసుకునే సదుపాయం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మహిళా సంఘాలను సమర్ధవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారు. గుంటూరు నగర శివారులో ఏర్పాటు చేసిన సరస్ మేళాలో సీఎం మాట్లాడారు. పొదుపు సంఘాలు రూ.26వేల కోట్ల నిధిని ఏర్పాటు చేశాయి. 1.13 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. రూ.5,200 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నారు. పొదుపు సంఘాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. నా మాట విన్న కుటుంబాలు ఇప్పుడు బాగుపడ్డాయి. ఎక్కువ తలసరి ఆదాయం పొందేది మన తెలుగువారి కుటుంబాలే. దేశంలోని బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకురావాలి. మహిళల శక్తి నాకు తెలుసు. మన రాష్ట్రంలోని మహిళలు.. ఉత్తర భారతదేశంలోని మహిళలకు శిక్షణ ఇచ్చారు. మహిళా సంఘాలను సమర్ధవంతంగా తీర్చిదిద్దడమే నా



లక్ష్యం. మహిళలు ఫ్రీగా బస్సులో తిరిగే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించింది‘ అని సీఎం వివరించారు. అంతకు ముందు సరస్ మేళాలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం వీక్షించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

## పరకామణి కేసులో చట్టప్రకారం ముందుకెళ్లండి

### సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలి
### బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు
### ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశం

అమరావతి,జనవరి8 (శ్రీచక్ర) పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని.. చట్టప్రకారం ముందుకెళ్లాలని ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశించింది. అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టీటీడీ పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం నాడు ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టీటీడీ, పోలీసులు బలహీన పరిచారని పేర్కొంది. నిందితుడు రవికుమార్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని.. సీఐడీ, ఏసీబీ నివేదికలు పరిశీలిస్తే స్పష్టమవుతుందని తెలిపింది. నిందితుడు రవికుమార్ ఆస్తులు స్వీకరించే క్రమంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించలేదని ఏపీ హైకోర్టు వెల్లడించింది. ఇక మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు తీవ్రత దృష్ట్యా చార్జ్‌షీట్ దాఖలు వరకూ దర్యాప్తును పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. విధానం మెరుగు పరిచేందుకు.. అత్యుత్తమ ఆలోచనలతో రావాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. తిరుమల శ్రీవారి పరకామణిలో చేపట్టాల్సిన సంస్కరణలపై నివేదికను ఇటీవల ఏపీ హైకోర్టుకు టీటీడీ సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం అంటే.. జనవరి 5వ తేదీన నివేదిక అందజేసింది.

## అమరావతిపై జగన్ అసత్య ప్రచారాలు

### రివర్‌కు, రివర్ బెడ్‌కు తేడా తెలియకుండా వ్యాఖ్యలు
### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి నారాయణ

అమరావతి,జనవరి8( : జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. అమరావతిపై అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజధాని అమరావతిపై జగన్ చేసిన ఆరోపణలను మంత్రి నారాయణ ఖండించారు.నదీ గర్భంలో నిర్మాణాలు చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారు. కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారు. అక్కడ ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగవు. నేతలు పూర్తిగా అవగాహన చేసుకుని మాట్లాడాలని సూచించారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం చేసుకుని స్పందించాలి. మిడి మిడి జ్ఞానంతో మాట్లాడం తప్పన్నారు. రివర్‌బెడ్, రివర్ బేసిన్‌కు తేడా తెలుసుకోవాలి. వాస్తవాలు తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదుని మంత్రి హితవు పలికారు. రెండో విడత భూ సమీకరణకు రైతులు ముందుకు వస్తున్నారు. గంటల వ్యవధిలో వందల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారు. ఇది



చూసి ఓర్వలేకే జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అమరావతి ముందుకెళ్లిపోతోందన్న అసూయతోనే అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాగే వ్యవహరిస్తే.. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడితే జగన్‌కు ప్రస్తుతం ఉన్న 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయని హెచ్చరించారు. ఏ రాష్ట్రానికైనా ఒక రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు హెడ్ క్వార్టర్, కలెక్టర్ కార్యాలయం ఉంటాయి. రాజధానిలో మంత్రులు, కార్యదర్శులు, అధికారులు అందరూ ఉండి.. ప్రజల సమస్యలను పరిష్కరిస్తారు. వచ్చే ఏడాదిన్నరలో రాజధానిలో ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తాం. రెండున్నరేళ్లలో లేఔట్ రోడ్లు పూర్తి చేస్తాం. మూడేళ్లలో ఐకానిక్ భవంతుల నిర్మాణం పూర్తవుతుందని నారాయణ తెలిపారు.

## నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

### ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఇడి దాడులు
### ఇడి దాడులపై మండిపడ్డ బెంగాల్ సిఎం మమత

న్యూఢిల్లీ,జనవరి8 (శ్రీచక్ర) ఒక వ్యవస్థీకృత ముఠా నిర్వహిస్తున్న నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం ఆరు రాష్ట్రాల్లో సోదాలు జరిపింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్, మొతిహరి, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, కేరళలోని ఎర్నాకులం, పండలం, అదూర్ మరియు కోదూర్, తమిళనాడులోని చెన్నై, గుజరాత్‌లోని రాజ్‌కోట్, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, ప్రయాగ్‌రాజ్ మరియు లక్నోలోని 15 ప్రదేశాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో మొదట ఈ కుంభకోణాన్ని గుర్తించినప్పటికీ, అటవీ, పోస్ట్, ఐటి, హైకోర్టు, ప్రజా ప్రనుల శాఖ, బీహార్ ప్రభుత్వం, ఢిల్లీ అభివృద్ధి అథారిటీ, రాజస్థాన్ సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ సంస్థలు సహా 40కి పైగా విభాగాల్లో ఈ స్కామ్ జరిగినట్లు దర్యాప్తులో తేలిందని అన్నారు. ఈ ముఠా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లను అనుకరిస్తూ నకిలీ ఇమెయిల్ ఖాతాలను వినియోగించి మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నమ్మించేందుకు రైల్వేలు, ఇతర సంస్థల్లో నియమించిన కొంతమంది బాధితులకు ఈముఠా రెండు నుండి మూడు నెలల వరకు జీతాల చెల్లింపులు కూడా చేశాయని అన్నారు. ÷రిళిల్‌కతాలో కొనసాగుతున్న ఇడి దాడులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు రాజకీయ ప్రేరేపితమని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఐ–ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో జరిగిన సోదాల్లో ఇడి అధికారులు టిఎంసి హార్డ్ డిస్కులు, అంతర్గత పత్రాలు, రహస్య డేటాను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. జైన్ నేతృత్వంలోని కన్సల్టెన్సీ సంస్థ ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కి చెందిన ఐటి సెల్‌ను కూడా ఐ–ప్యాక్ నిర్వహిస్తోంది.

## వైకాపాలా రప్పా రప్పా విధానం మనది కాదు

### ప్రజల తీర్పునకు అనుగుణంగా సేవలు అందించాలి
### సమస్యలను పరిష్కరిస్తూనే..విమర్శలను తిప్పికొట్టాలి
### మంత్రులతో లోకేశ్ వెల్లడి



అమరావతి,జనవరి8 :(శ్రీచక్ర) వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎంత సేవ చేశామన్నదే మన అజెండా కావాలి. అభివృద్ధి–సంక్షేమం సమన్వయంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి. వైకాపా కుట్రలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలి. అందరూ ఏకతాటిపైకి వచ్చి అస్యత ప్రచారాలకు దీటుగా బదులివ్వాలి. ప్రజావేదికలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి. తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలి. పార్టీ బలోపేతం, క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేయాలని లోకేశ్ అన్నారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ మంత్రులతో మంత్రి లోకేష్ అల్పాహార విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు కీలక సూచనలు చేశారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి టీడీపీ సంస్కృతి కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎంత మేర సేవ చేశామన్నదే మన అజెండా కావాలని తెలిపారు. అభివృద్ధి – సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూర్చామన్నదే కూటమి ప్రభుత్వ విధానమని తేల్చిచెప్పారు. వైసీపీ కుట్రలను పార్లమెంట్ వారీగా సమర్థంగా తిప్పికొట్టాలని, పార్లమెంట్ కేంద్రాల్లో నేతలు ఏకతాటిపైకి వచ్చి వైసీపీ అసత్య ప్రచారాలకు ధీటుగా బదులివ్వాలని మంత్రి సూచించారు. మంత్రులు ప్రజావేదికలో తమకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారమయ్యేలా బాధ్యత తీసుకోవాలని చెప్పారు.

## రాయలసీమకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు

### సీమ ఎత్తిపోతలపై దుష్ప్రచారం వెనక కుట్ర
### తెలంగాణకు దాసోహమన్న సిఎం చంద్రబాబు
### ఏపి ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బాబు
### రేవంత్ రెడ్డితో బాబు రహస్య ఒప్పందం
### ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు
### మీడియా సమావేశంలో జగన్ ఘాటు విమర్శలు



అమరావతి,జనవరి8 : రాయలసీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల.. సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. నెల్లూరు, రాయలసీమ ప్రజలు చంద్రబాబును విలన్‌లా చూస్తున్నారని ఆరోపించారు. సీఎం సీట్లో కూర్చుని చంద్రబాబు ఏపీ ప్రయోజనాలను తాకట్టుపెట్టారని విమర్శించారు. గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'సొంత రాష్ట్రాన్ని తన స్వార్థ ప్రయోజనాలకు తాకట్టుపెట్టారు. రాయలసీమ ఎత్తిపోతలపై రేవంత్ వ్యాఖ్యలే సాక్ష్యం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు రహస్య ఒప్పందానికి అధికార ముద్ర వేశారు. రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మంత్రులు మాట్లాడుతున్నారు. రాయలసీమ లిఫ్ట్ వెనుక గొప్ప ఉద్దేశ్యం ఉంది. రాయలసీమ ఎత్తిపోతల ఆపమని కోరినట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. రేవంత్ వ్యాఖ్యలు చూస్తే చంద్రబాబు ఏపీని అమ్మకానికి పెట్టారని చెప్పడానికి నిదర్శనం. శ్రీశైలంలో 881 నీళ్ల వస్తాయి.. పోతిరెడ్డిపాడు నుంచి 101 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. ఇరవై ఏళ్లలో మూడు, నాలుగుసార్లే అన్ని నీళ్ల తెచ్చుకోగలిగాం' అని అని వైఎస్ జగన్ తెలిపారు. 800 అడుగుల్లోపే 2 టీఎంసీల నీళ్ల తీసుకునేందుకు.. తెలంగాణలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టారు.

# సంపాదకీయం

## భారత్ తప్పటడుగులు వేసిందా

నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత నెల రోజుల నుంచి షేక్ హసీనాకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో ప్రజలు వీధుల్లోకి వచ్చి పోరాటం మొదలుపెట్టారు. ఈ నిరసనలు ఆగస్టు 5న తీవ్ర హింసాత్మకంగా మారాయి. షేక్ హసీనా తన ప్రాణాలను కాపాడుకోవడానికి భారత్‌కు రావాల్సి వచ్చింది. బంగ్లాదేశ్‌లో నిరంకుశ పాలనను కొనసాగించారని ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడిగా పేరున్న హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్‌కు, భారత్‌తో చారిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. షేక్ హసీనా, భారత్ మధ్య సంబంధాలు కూడా అదే విధంగా కొనసాగాయి. అయితే, భారత్ మద్దతుతోనే షేక్ హసీనా అధికారంలో ఉన్నారని బంగ్లాదేశ్‌లోని ప్రతిపక్షాలు, షేక్ హసీనా వ్యతిరేకులు ఆరోపిస్తూ వచ్చారు. గతేడాది ఆగస్టులో షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం ఇచ్చిన తర్వాత బంగ్లాదేశ్‌లో యాంటీ-ఇండియా సెంటిమెంట్ మరింత పెరిగింది. బంగ్లాదేశ్‌ను భారత్ ఎప్పుడూ షేక్ హసీనా కుటుంబ దృష్టితోనే చూస్తోందని, అంతకు మించి చూసేందుకు ఎప్పుడూ ప్రయత్నించలేదని బంగ్లాదేశ్ మీడియా అంటోంది. ఈ నెల డిసెంబర్ 23న బ్రస్సెల్స్‌కు చెందిన లాభాపేక్ష లేని పరిశోధనా సంస్థ ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్ (ఐసీజీ) భారత్-బంగ్లాదేశ్ సంబంధాలపై 'ఆఫ్టర్ ది "గోల్డెన్ ఎరా": గెటింగ్ బంగ్లాదేశ్-ఇండియా టైస్ బ్యాక్ ఆన్ ట్రాక్ అనే పేరుతో 53 పేజీల రీసర్చ్ రిపోర్టును ప్రచురించింది. గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్ ప్రధానమంత్రిగా షేక్ హసీనా తన పదవిని కోల్పోవడం భారత్‌కు తీవ్ర ఎదురు దెబ్బ అని ఈ నివేదికలో పేర్కొంది. బంగ్లాదేశ్-భారత్ సంబంధాలపై ఐసీజీ తాజాగా విడుదల చేసిన నివేదికలో.. విలియం వ్యాన్ షెండెల్ పుస్తకం 'ఏ హిస్టరీ ఆఫ్ బంగ్లాదేశ్' లోని కోట్‌ను కూడా చేర్చింది. 'ఏ హిస్టరీ ఆఫ్ బంగ్లాదేశ్' పుస్తకంలో విలియం వ్యాన్ షెండెల్ రాసిన వివరాల్లో, " బంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి భారత్ మద్దతు ఇచ్చినప్పటికీ, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు శత్రుత్వంలా కాకపోయినా, తరచూ ఉద్రిక్తంగానే ఉండేవి. బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఆవిర్భవించడంలో ఒకరి పాత్రను మరొకరు తక్కువ చేసుకునే కథనాలను రెండు దేశాలు ప్రోత్సహించేవి" అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో న్యూదిల్లీ సహకారానికి తగినంత కృతజ్ఞతను బంగ్లాదేశ్ చూపించలేదని భారత్‌లో ఒక దృక్పథం ఉంది. అలాగే, భారత్ కేవలం తన సొంత వ్యూహాత్మక ప్రయోజనాలకు మాత్రమే జోక్యం చేసుకుంటుందని.. స్వతంత్ర బంగ్లాదేశ్‌ను ఒక శాటిలైట్ స్టేట్‌గా (మరోదేశం నియంత్రణలో,అత్యధిక రాజకీయ ప్రాబల్యంతో నడిచే దేశంగా) భావించి, ఏహ్య భావంతో చూస్తుందని ఆ దేశ ప్రజలు విస్తృతంగా భావిస్తున్నారు" అని రాశారు. భారత విదేశాంగ వ్యవహారాల జర్నల్‌లో స్మృతి ఎస్. పట్నాయక్ రాసిన ఆర్టికల్‌ను కూడా ఈ నివేదిక కోట్ చేసింది. "షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్‌కు భారత్ ఇచ్చిన స్థిరమైన మద్దతు ద్వారానే ఎన్నో సంవత్సరాలుగా భారత్, బంగ్లాదేశ్ సంబంధాల మధ్య పునాది బలపడిందని పునరుద్ఘాటించడం చాలా ముఖ్యం. ఎందుకంటే, ప్రస్తుతం ఈ పార్టీ అధికారాన్ని కోల్పోయింది. రెండు దేశాల మధ్య పునాది కూడా తీవ్రంగా దెబ్బతిన్నది" అని డైలీ స్టార్ రాసింది. ఈ దెబ్బతిన్న ప్రాంతంలో ఉన్న ఖాళీని పరస్పర అనుమానం పూరిస్తోంది. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా పన్నాగాలు పన్నుతూ, పారిపోయిన వారికి న్యూదిల్లీ సురక్షితమైన ప్రదేశంగా మారిందని ఢాకా భావిస్తోంది. అలాగే, బంగ్లాదేశ్‌లో మెజారిటీ వర్గాల అరాచకం పెరుగుతోందని భారత్ ఆందోళన చెందుతోంది. జియా-ఉర్-రెహమాన్, ఖలీదా జియాలు భారత్ ప్రయోజనాలు దెబ్బతీస్తుండటంతో, భారత్ తప్పనిసరి పరిస్థితుల్లో షేక్ హసీనాకు మద్దతు ఇవ్వాల్సి వచ్చిందని దిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలోని సౌత్ ఏషియన్ స్టడీస్ సెంటర్ ప్రొఫెసర్ మహేంద్ర పీ లామా భావిస్తున్నారు. "తూర్పు పాకిస్తాన్ కారణంగా భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలతో దాదాపు సంబంధాలు తెగిపోయాయి. అప్పుడు, బంగ్లాదేశ్ ఏర్పాటు ఒక ఆశను తీసుకొచ్చింది. షేక్ ముజిబుర్ రెహమాన్, షేక్ హసీనా పదవీ కాలాల్లో ఈ ఆశ సజీవంగా మిగిలింది. అయితే, బంగ్లాదేశ్‌లోని జియా-ఉర్-రెహమాన్, హుస్సేన్ మొహమ్మద్ ఇర్షాద్‌లు భారత ప్రయోజనాలను దెబ్బతీశారు. అలాంటి పరిస్థితుల్లో షేక్ హసీనా, అవామీ లీగ్‌ను భారత్ బలపర్చాల్సి వచ్చింది" అని ప్రొఫెసర్ లామా చెప్పారు. 1975 ఆగస్టులో బంగ్లాదేశ్ తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్యోద్యమ నాయకుడు షేక్ ముజిబుర్ రెహమాన్‌తో పాటు చాలామంది తన కుటుంబ సభ్యులు సైనిక తిరుగుబాటులో హత్యకు గురయ్యారు. ఈ ఘటన రెండు దేశాలకు టర్నింగ్ పాయింట్ అయింది. ఈ హత్యలు బంగ్లాదేశ్‌లో సైనిక పాలనకు దారితీశాయి. ముఖ్యంగా, 1976 నుంచి 1981 వరకు జియా-ఉర్-రెహమాన్ పాలనలో (ఆ తర్వాత సైన్యంలోని సభ్యులే జియా-ఉర్-రెహమాన్‌ను హత్య చేశారు), ఆ తర్వాత 1982 నుంచి 1990 మధ్య కాలంలో హుస్సేన్ మొహమ్మద్ ఇర్షాద్ పాలనలో బంగ్లాదేశ్ నడిచింది" అని ఐసీజీ తన నివేదికలో పేర్కొంది. ఢాకాలో 15 ఏళ్ల సైనిక పాలన కాలంలో.. భారత్-బంగ్లాదేశ్‌లు ఒకదానికొకటి ప్రధానంగా భద్రతా కోణంలోనే చూసుకునేవి. ఇరు దేశాలు తమ భూభాగాల్లో పనిచేసే తిరుగుబాటు గ్రూప్‌లకు మద్దతు ఇచ్చాయి. బంగ్లాదేశ్ చిట్టగాంగ్ కొండ ప్రాంతాల్లో (చిట్టగాంగ్ హిల్ ట్రాక్ట్స్) శాంతి బాహిని సంస్థకు న్యూదిల్లీ మద్దతు ఇచ్చేది" అని ఐసీజీ రాసింది.

# ప్రకటన ఏజెన్సీలు లైసెన్స్ తీసుకోవాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**మొండి బకాయిలను త్వరితగతిన చెల్లించాలి**
**అనుమతి లేకుండా బ్యానర్లు, హోర్డింగులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు**



కర్నూలు, జనవరి 08 (శ్రీచక్ర): నగరంలోని కూడళ్ళు, రహదారులు, గోడలు ఇతరత్రా ప్రదేశాల్లో అనుమతి లేకుండా బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, డిజిటల్ హోర్డింగులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ స్పష్టం చేశారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ప్రకటన ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన 253వ జీవో మార్గదర్శకాలను కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పర్యావరణ, సుందరీకరణనల పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తీసుకుంటున్న చర్యలకు అందరూ సహకరించాలని కోరారు. ఇకపై సాధారణ, డిజిటల్ హోర్డింగుల ఏర్పాటు చేసే వ్యక్తులు, సంస్థలు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాటు తాత్కాలిక లైసెన్స్ కోసం రూ. 20 వేలు, శాశ్వత లైసెన్స్‌కు రూ. 60 వేలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తాత్కాలిక లైసెన్స్ కలిగిన సంస్థలు/వ్యక్తులు 10 హోర్డింగులు, శాశ్వత లైసెన్స్ తీసుకున్న వ్యక్తులు/సంస్థలు అపరిమిత హోర్డింగులు ఏర్పాటు చేసుకోవచ్చని, లైసెన్స్ ప్రక్రియ తర్వాత ప్రతి హోర్డింగ్‌కి ప్రతి ఏటా ప్రత్యేక ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ గోడలపై పెయింటింగ్‌ను అనుమతితో పాటు కార్పొరేషన్ ఇచ్చే మార్గదర్శకాలకు లోబడి వేయాలని పేర్కొన్నారు. నగర సుందరీకరణ, పర్యావరణాన్ని దృష్టిలో ఎక్కడబడితే అక్కడ బ్యానర్లు, పోస్టర్లు అతికిస్తే రూ. 30 వేల వరకు జరిమానాతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రింటింగ్ సంస్థలు అనుమతి కలిగిన సంస్థలు, వ్యక్తులకే బ్యానర్లు ప్రింట్ ఇస్తారని తెలిపారు. ప్రకటన ఏజెన్సీలు చర్యలు తీసుకునేంత వరకు వేచి ఉండకుండా వెంటనే బకాయిలను చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో డిసిపి వెంకటరమణ, ఎస్ఐ తిమ్మయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, బిల్డింగ్ ఇంస్పెక్టర్ దివాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత మాదక ద్రవ్యాల పట్ల జాగ్రత్తగా ఉండాలి :న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి






కర్నూలు లీగల్, జనవరి 8( శ్రీ చక్ర): నేటి యువత మాదక ద్రవ్యాల పట్ల జాగ్రత్తగా ఉండాలి న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. కర్నూలులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. బాల్య వివాహాలు సమాజానికి శాపమని అన్నారు. బాల్య వివాహాల నివారణకు విద్యార్థులే మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞను బాలికలతో చేయించారు. కర్నూలు వివేకానంద అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమరేష్ మాట్లాడుతూ వివేకానందుని జీవితము ఆదర్శప్రాయమని, వివేకానందుని సూక్తులను విధిగా పాటించాలని కోరారు. పిల్లలకు చట్టపరమైన సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా బాలల రక్షణ అధికారులు, హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్స్ రజని, బెన్నమ్మ మరియు బాలికలు పాల్గొన్నారు.

# రుద్రవరంలో ఒక నెల ఒక గ్రామం నాలుగు విజిట్ కార్యక్రమం.., అర్జీలను స్వీకరిస్తున్న రెవిన్యూ అధికారులు....,



కోట : జనవరి 8 (శ్రీ చక్ర):కోట మండలంలోని రుద్రవరం పంచాయతీలో 1 మంత్ 1 విలేజ్ 4 విజిట్ కార్యక్రమాన్ని తాహసిల్దార్ కే.జె జె రావు,ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తాహసిల్దార్ కే.జె జె రావు,ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్ లు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఉండే పలు సమస్యలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ నేపథ్యంలో పలువురు పలు సమస్యలపై అర్జీలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి సమస్యలును పరిష్కరించుకోవచ్చుననే విషయాలపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమం రుద్రవరం గ్రామంలోనే నెలరోజుల పాటు జరగడమే కాకుండా నాలుగు దపాలు రెవిన్యూ అధికారులు సందర్శించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్,విఆర్వో చిరంజీవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ మహబూబ్ వలి మరియు వారి బృందం





మార్కాపురం జనవరి 8 (శ్రీ చక్ర)మార్కాపురం ఇందిరమ్మ కాలనీ లోని పేస్ 2 లో ఉన్నటువంటి నివాస సముదాయ గృహాలను దగ్గరికి వెళ్లి పరిశీలించి నకాంగ్రెస్ జిల్లా మైనార్టీ చైర్మన్ షేక్ మహబూబ్ వలీ తన బృందంతో పర్యటించి కాలనీలోని కనీస మౌలిక వసతులు కరెంటు వీధి దీపాలు మంచినీరు డ్రైనేజీ వ్యవస్థ. రోడ్లు ఇలాంటి వసతులు కాలనీలో ఎటువంటి వసతులు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు ఇప్పటికీ మౌలిక వసతులు నోచుకోలేదని ప్రతి మనిషికి కనీస వసతులు ప్రభుత్వాలు ఉంచాల్సిన బాధ్యత ఉందని రాజ్యాంగం వాళ్లకు కల్పించిన హక్కు అని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పాలకులు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్ ఇమ్రాన్ ఖాన్. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ కుస్తీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు..,

**అభినందనలు తెలిపిన ప్రిన్సిపాల్ అద్దూరి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు...,**



కోట: జనవరి 8 (శ్రీ చక్ర):కోట మండలం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని 7 వ తరగతి చదువుచున్న బందిల.సాయి నిఖిలేష్,పాలమణి. నాగ సాయి కుమార్ అను విద్యార్థులు అంతర్జాతీయ కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అద్దూరి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వైజాగ్ ఆర్కే బీచ్ లో నిర్వహించిన జాతీయ కుస్తీ పోటీల్లో విద్యార్థులు పాల్గొని అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అంతర్జాతీయ పోటీలు త్వరలోనే ఉంటాయని ఆయన చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు గోల్డ్ మెడల్,సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. దీనితో ఆయా విద్యార్థులకు ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ రాజ్ కుమార్, పిఈటి రమణయ్యలు ఉన్నారు.

# మీడియా జోనల్ కార్యదర్శి గా చెన్నకేశవులు నియామకం



కోట:జనవరి 8 (శ్రీ చక్ర):తిరుపతి,చిత్తూరు,కడప,అన్నమయ్య జిల్లాల మీడియా జోనల్ కార్యదర్శిగా కోటకు చెందిన జర్నలిస్ట్ పాకం.చెన్నకేశవులును నియమించినట్లు హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్ జిలానీ భాషా తెలిపారు.నేషనల్ ఆర్.టి.ఐ ప్రొటెక్షన్ ఫోర్స్,నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ లో నాలుగు జిల్లాల మీడియా సెక్రటరీగా చెన్నకేశవులు నియామకం పట్ల పలువురు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించి హర్ష వ్యక్తం చేశారు.సహచర పాత్రికేయ మిత్రులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ మానవ హక్కుల పై బాధ్యతాయుతమైన స్థానంలో నిలిపినందుకు చైర్మన్ జిలాని భాషకు కృతజ్ఞతలు తెలిపారు.ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో పారదర్శకంగా సమాజం కోసం సంస్థ కోసం పని చేస్తానని తెలిపారు.

# కూటమి ప్రభుత్వం లో గ్రామీణ రోడ్లకు మహర్దశ

**భీమునిచెరువు లో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే ఆదిమూలం భూమిపూజ**



వరదయ్యపాలెం జనవరి 8(శ్రీ చక్ర)కూటమి ప్రభుత్వం లో గ్రామీణ రోడ్లకు మహర్దశ కలుగుతున్నట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.గురువారం ఉదయం నారాయణవనం మండలం భీమునిచెరువు లో రూ.5.00 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డుకు జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో పల్లె పండుగ 2.0 ద్వారా ప్రభుత్వంఈ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5.00 లక్షలు మంజూరు చేసిందన్నారు.ఇదే విధంగా అన్నీ గ్రామ పంచాయతీ లలో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ అవకాశాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ మాట్లాడుతూ తమ స్వగ్రామంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణానికి రూ.5.00 లక్షలు మంజూరు చేసిన తమ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

వరదయ్యపాలెం జనవరి 8(శ్రీ చక్ర) : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం నారాయణపురం వెలుగు కార్యాలయం లో డ్వాక్రా మహిళల శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి తమ కూటమి ప్రభుత్వం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి రుణాలు, రాయితీలు అందిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని,తద్వారా అన్ని రంగాల లో రాణించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అ ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే తిలకించి ప్రతిభ కనబరచిన అక్క, చెల్లెమ్మలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

శ్రీచక్ర

శుక్రవారం జనవరి 09 2026

## యాగంటి ఉమామహేశ్వర స్వామి దీక్ష స్వీకరించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి





బనగానపల్లె , జనవరి 8(శ్రీచక్ర): నంద్యాల జిల్లాలోని బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం కుటుంబ సమేతంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ, యువనాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి యాగంటి ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం దీక్షను స్వీకరించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి.

## శ్రీ మఠం పీఠాధిపతులకు శ్రీరామలింగేశ్వర స్వామి రథోత్సవం ఆహ్వాన పత్రిక అందజేత





మంత్రాలయం , జనవరి 8,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వెలసిన రామలింగేశ్వర స్వామి రథోత్సవానికి రావాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులకు గురువారం ఆహ్వాన పత్రిక ను అందజేశారు. అంతకుముందు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటి సభ్యులు వై. సీతారామిరెడ్డి రాఘవేంద్రస్వామి దర్శనార్థం మంత్రాలయం కు వచ్చారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కర్ణాటక రాష్ట్రం కోయంబత్తూర్ కు చెందిన కృష్ణమూర్తి రాఘవేంద్ర స్వామి మఠం లో నిత్య దీపారాధన చేయుటకు అవసరమైన పాత్రను శ్రీ మఠం కు విరాళం అందజేశారు. శ్రీమఠం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థ స్వామి ,వైయస్సార్సీపి రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై సీతారామిరెడ్డి పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం పీఠాధిపతి కి, పెద్దాయన కు శాలువ కప్పి సన్మానించారు. వీరి వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి ,సర్పంచ్ భీమయ్య , వైసీపీ నాయకులు లక్ష్మినారాయణ రెడ్డి , తదితరులు ఉన్నారు.

## కోట ఇంచార్జి ఎంపీపీ గా సౌజన్య రెడ్డి బాధ్యతలు స్వీకరణ

కోట :జనవరి 8(శ్రీచక్ర): కోటమండల ఇంచార్జి ఎంపీపీ గా మండల కాన్ఫరెన్స్ హాల్ నందు వేమారెడ్డి.సౌజన్య రెడ్డి గురువారం స్థానిక ఎంపిడిఓ ఆర్.దిలీప్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా వేమారెడ్డి సౌజన్య రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తన ఛాంబర్‌లోసంప్రదాయబద్దంగాఅందరినదుమబాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్, ఎంపీడీవో సిబ్బంది,వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో హాజరై పూలమాలలు, శాలువాలు తో సత్కరించి బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ సీనియర్ నాయకులు వేమారెడ్డి సునీల్ రెడ్డి,యరటపల్లి మధుసూదన్ రెడ్డి,మండల అధ్యక్షుడు పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి,దేవా రెడ్డి నాగూర్ రెడ్డి,నేదురుమల్లి.హరిచంద్రా రెడ్డి, జెడ్పిటిసి కోటయ్య,చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి,ఉప ఎంపీపీ ఉప్పల శేషయ్య గౌడ్,చెంచు రాఘవరెడ్డి,పాముల సురేంద్ర,ఉలసా.కస్తూరయ్య యాదవ్,రేష్మ,సుధారెడ్డి,పల్లెమల్లు. విజయ సారధి రెడ్డి,పుట్టా. నారాయణ,గోనుపల్లి మస్తాన్, నాగయ్య,నరమాల రమణయ్య, తన్నమాల కోటారెడ్డి,తదితర వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్నారు.





# రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన నాణ్యత కలిగిన పరిష్కారాన్ని చూపాలి : జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, జనవరి 08 (శ్రీచక్ర): అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన నాణ్యత కలిగిన పరిష్కారాన్ని చూపించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తహసీల్దార్ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో కర్నూలు డివిజన్ లో రెవెన్యూ క్లినిక్, రెవెన్యూ స్పెషల్ క్యాంప్ ల ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారం, ఇనామ్, చుక్కల భూములు, రీ సర్వే ప్రక్రియ తదితర అంశాలపై ఆర్డీవో, తహసీల్దార్ లు, రెవెన్యూ సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిగిలిన శాఖలతో పోలిస్తే రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వస్తాయని తెలిపారు.. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రైతుల భూ సమస్యలు, చిన్న చిన్న సాంకేతిక కారణాలతో రిజిస్టర్ చేసిన భూములు ఇనాం భూములుగా చూపబడటం, అలాగే నిషేధిత జాబితా (22-ఏ)లో పొరపాటున చేర్చబడటం వంటి సమస్యలు జిల్లాలో అధికంగా ఉండి, పరిష్కారం కాకుండా నిలిచిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ తెలిపారు.. భూ సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల రైతుల పిల్లల చదువులు, వివాహాలు వంటి కుటుంబ అవసరాలు ఆలస్యం అవుతున్నాయని, ఇది ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ సమస్యలన్నింటిని సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ క్లినిక్ లు, స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం నెల రోజుల వ్యవధిలో ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలు సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు...వచ్చిన అర్జీలకు వెంటనే





నోటీస్ లు ఇచ్చి నిర్దేశిత గడువులోపు వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు..నిన్న పత్తికొండ డివిజన్ లో రెవెన్యూ క్లినిక్, రెవెన్యూ స్పెషల్ క్యాంప్ ల ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారం పై నిర్వహించిన సమావేశంలో అర్జీలను పరిశీలించి, వాటికి సంబంధించిన రికార్డులను వెరిఫై చేసి దాదాపుగా 688 అర్జీలను పరిష్కరించడం జరిగిందన్నారు.. పరిష్కారం చేసిన అర్జీలకు 2, 3 రోజులలో ఉత్తర్వులు ఇచ్చే విధంగా ఆర్డీఓ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. అదే విధంగా జీరో ఖాతా, జీరో సర్వే నంబర్ మరియు జీరో ఎక్స్‌టెంట్ వంటి సమస్యలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు..పాజిటివ పబ్లిక్ పర్సెప్షన్ లో భాగంగా రైతులు మ్యుటేషన్ లాంటి సర్వీస్ లకు దరఖాస్తు చేసుకున్న తర్వాత విఆర్ఓ లు రైతులకు ముందుగా నోటీసులు ఇవ్వడం లేదని, ఫీల్డ్ విజిట్ కి వెళ్లి ఎంక్వయిరీ చేయకుండా సర్వీస్ లను క్లోజ్ చేయడం, ఎంక్వైరీ పూర్తి చేసిన తర్వాత రైతులకు నివేదిక ఇవ్వడం లేదని, డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని, ఈ ఆరోపణలు నిజం అని రుజువైతే కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రెవెన్యూ క్లినిక్, రెవెన్యూ స్పెషల్ క్యాంప్ ల ద్వారా ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీని క్షుణంగా పరిశీలించి ప్రజలకు న్యాయమైన సేవలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తహసీ ల్దార్ లను ఆదేశించారు.. అనంతరం అర్జీల వెరిఫికేషన్ పై జేసీ తహసీల్దార్లతో సమీక్షించారు.సమావేశంలో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు డివిజన్ పరిధిలోని తహసీల్దార్ లు, సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## మున్సిపల్ ఉద్యోగులకు క్రీడా పోటీలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, జనవరి 08 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సచివాలయాల సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. గురువారం ఆయన ఇండోర్ స్టేడియం, ఎగ్జిబిషన్ గ్రౌండ్లను పరిశీలించారు. ఆటలకు అవసరమైన ఏర్పాట్లు, టాయిలెట్లు, తాగునీరు, లైటింగ్ వంటి ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు రోజూ ఎదుర్కొనే పనిభారం, బాధ్యతల ఒత్తిడిని తగ్గించే దిశగా క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెలవు దినాలైన శని, ఆదివారాల్లో అన్ని విభాగాల మున్సిపల్ ఉద్యోగులతో పాటు సచివాలయాల సిబ్బందికి ఇండోర్ స్టేడియంలో ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పురుషుల కోసం క్రికెట్, షటిల్, వాలీబాల్, క్యారమ్స్, చెస్ వంటి ఐదు రకాల పోటీలు, మహిళల కోసం టెన్నికాయిట్, త్రో బాల్, 100 మీటర్ల రన్నింగ్ రేస్, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, షటిల్, రంగోలి వంటి ఏడు రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14న సంక్రాంతి పండుగ పండుగ నాడు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని, 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ తరహా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఉద్యోగుల్లో మానసిక ఉద్రిక్తత తగ్గి, శారీరక చురుకుదనం పెరుగుతోందన్నారు. విభాగాల మధ్య సమన్వయం పెరగడంతో పాటు, సహోద్యోగుల మధ్య పరస్పర అవగాహన, సహకార భావం బలపడుతోందని, ఇది కార్యాలయ వాతావరణాన్ని సానుకూలంగా మార్చి, పని పట్ల నిబద్ధతను పెంచుతోందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, సచివాలయ సిబ్బంది ఉప్పరి నవీన్, కావ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు త్వరలో భవన నిర్మాణంxమాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్






కర్నూలు, జనవరి 08 (శ్రీచక్ర): తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి కొరకు త్వరలోనే భవన నిర్మాణాన్ని చేపడతామని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ తెలిపారు. గురువారం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఆవరణంలో ఈరోజు తలసీమియా సెంటర్ ను ఈరోజు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధి ఒక భయంకరమైన వ్యాధి అని, ఈ వ్యాధి బారిన పడ్డవారు ప్రతి నెల రక్తమార్పిడి చేయించుకోవాల్సి వస్తుందని, అలా చేయని పక్షంలో వారు మరణించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి తలసీమియా వ్యాధిగ్రస్తులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ప్రాణాలు నిలుపుకోవాల్సి వస్తుందన్నారు. అటువంటి వారి కొరకు కర్నూలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి అవసరమైన రక్తాన్ని ఇచ్చి ఆదుకోవడం అభినందనీయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు బ్లడ్ బ్యాంకు ప్రథమ స్థానంలో ఉండి ఎంతో మందికి ప్రాణాపాయ స్థితిలో రక్తం అందించిందన్నారు. అటువంటి బ్లడ్ బ్యాంక్ నిర్మాణంలో కూడా కొంతమంది వ్యక్తులు రాజకీయాలు చేసేందుకు ప్రయత్నించారని టీజీ వెంకటేష్ తెలిపారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు చేసే సంస్థలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించి బాధితుల అవసరాలు తీర్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు రక్తమార్పిడి సమయంలో ఆసుపత్రులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి వారికి బ్లడ్ బ్యాంకు ప్రాంగణంలోనే భవనాన్ని నిర్మించి, వారికి అవసరమైన సదుపాయాలని కనిపిస్తావని టీజీ తెలిపారు. కోటి రూపాయలు దాకా ఖర్చు అయ్యే ఈ భవన నిర్మాణానికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని టీజీ వెంకటేష్ హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ భాస్కర్, శ్రీనివాసులు, బాబు రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే సాహిత్యం పై ఆసక్తి పెంచుకోవాలి: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్





కర్నూలు, జనవరి 08 (శ్రీచక్ర): విద్యార్థి దశ నుండే విద్యార్థులు సాహిత్యం, కళారంగాలపై అవగాహన ఆసక్తి పెంచుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. గురువారం బి క్యాంప్ నందు ఉన్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల నందు 21వ శతాబ్దం మహిళ సాహిత్యం- సమాలోచన అన్న అంశంపై ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సును ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరాల వారిలో సాహిత్యం పట్ల ఆసక్తి తగ్గుతుందన్నారు. సాహిత్యం, కళలు మన సంస్కృతి సంప్రదాయంలో భాగమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే వీటి పట్ల ఆసక్తిని పెంచుకుంటూ, దురాలవాటుకు లోను కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత సమాజంలో యువత మరి సున్నిత మనస్కులుగా మారుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి చిన్న విషయానికి కూడా విడాకులు తీసుకునే సంస్కృతి పెరుగుతుందని ఇది మంచి పద్ధతి కాదన్నారు. కొత్తగా పెళ్లైన వారు ఒకరి మీద ఒకరు ఆధిపత్య ధోరణితో కాకుండా ఒకరినొకరు అర్థం చేసుకునే విధంగా ముందుకు పోతే జీవితం సాఫీగా కొనసాగుతుందని టీజీ తెలిపారు. అలాగే విద్యార్థులు సామాన్య విద్యతో పాటు, సాంకేతిక విద్యను కూడా నేర్చుకోవాలని ఆయన కోరారు. సాంకేతిక విద్య ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని టీజీ తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రిగా టీజీ భరత్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారని అన్నారు. పరిశ్రమల ఏర్పాటువల్లయువతకుమంచిమంచి అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటిఈ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి తమ ఎంతగానో కృషి చేశామని ఆయన తెలిపారు. ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండాతాముకాపాడికాలేజీ నిర్మాణానికి సహకరించినట్టు ఆయన తెలిపారు. కాలేజీలో విద్యార్థులు సిబ్బంది త్రాగునీటి అవసరాలకి మినరల్ వాటర్ ప్లాంటను ఏర్పాటు చేస్తామని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ వెంకట బసవరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా శాంతి చంద్రశేఖర్ కల్యూర, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయానికి చేరుకున్న రాజేష్ ఆదాని



మంత్రాలయం , జనవరి 8,(శ్రీచక్ర) : పెద్దతుంబళం గ్రామంలో వెలసిన జైనా దేవాలయాన్ని దర్శించుకునేందుకు ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ ఆదాని సోదరుడు రాజేష్ ఆదాని కుటుంబ సభ్యులు గురువారం మంత్రాలయం లోని హెలికాప్టర్ మైదానానికి చేరుకున్నారు. వారికి మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి , సీనియర్ అసిస్టెంట్ జయరామిరెడ్డి , ఎస్ఐ మల్లికార్జున లు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక వాహనం లో పెద్దతుంబళం గ్రామానికి వెళ్ళారు.

## అక్రమ కేసులు బనాయింపుపై నేడు వైసిపి నిరసన జిల్లా కలెక్టరేట్ కు రావాలని పార్టీ శ్రేణులకు పిలుపు జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్



రామచంద్రపురం, జనవరి 8( శ్రీచక్ర )ఎన్నికల హామీల అమలును ప్రశ్నిస్తున్న విద్యార్థి, యువజన విభాగాల నాయకులపై వివిధ ప్రజాసంఘాల కార్యకర్తలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10:00 గంటలకు డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్సీపీ యువజన విభాగం, స్టూడెంట్ విభాగం ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ ఎఫ్ ఐ,, డివైఎఫ్ఐ సంఘాల సహకారంతో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యుజన విభాగ అధ్యక్షులు, రామచంద్రపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రామచంద్రపురం పట్టణ వైఎస్ ఆర్ సీపీ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని సూర్య ప్రకాష్ పిలుపునిచ్చారు.

## అథ్లెటిక్స్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ పోటీలో నాలుగు బంగారు పథకాలుకమల స్కూల్ ఉపాధ్యాయుడుఎస్ రజనీష్ణనవరి



మార్కాపురం జనవరి 8 ( శ్రీ చక్ర )మార్కాపురం జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ లో నాలుగు బంగారు పతకాలు సాధించిన కమలా హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్. రజనీష్జనవరి 6,7 తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం నందు జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్స్ సాధించిన కమలా హైస్కూల్వ్యాయామఉపాధ్యాయుడు ఎస్. రజనీష్ 35+ఏజ్ క్యాటగిరి నందు 100మీటర్లు : గోల్డ్ మెడల్,50మీటర్లు :గోల్డ్ మెడల్ హై జంప్ :గోల్డ్ మెడల్ 4100 మీటర్లు రిలే రన్నింగ్ :గోల్డ్ మెడల్స్ సాధించి ఎప్రెల్ నెలలో థాయిలాండ్ లో జరగబోవు అంతర్జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఈవెంట్స్ సెలెక్ట్ అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ పి.శివశంకర్, కమలా హైస్కూల్ కరస్పాండెంట్ పి.పవన్ కుమార్, అకాడమిక్ డైరెక్టర్ సిందూజ, స్కూల్ ప్రిన్సిపాల్ ఆతీ. స్వరూప్ రంజన్ మరియు స్కూల్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియ చేసినారు.

## ఎస్టేట్ కాలనీలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ 24 బైక్‌లు స్వాధీనం



మార్కాపురం జనవరి 8 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని ఎస్టేట్ కాలనీలో పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీలలో అనుమానాస్పదంగా ఉన్న 24 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆపరేషన్‌లో భాగంగా కాలనీలో పాదరక్ష గస్తీ నిర్వహించి, స్థానికుల్లో భద్రతా అవగాహన కల్పించారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణాపై ప్రజలను చైతన్యవంతులను చేస్తూ మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సీఐ గారు, మార్కాపురం సర్కిల్ పరిధిలోని పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, మార్కాపురం టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలో శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేలా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు

# రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం రైతుల ముఖాల్లో ఆనందం

## కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి





కాజులూరు, జనవరి 8( శ్రీచక్ర)భూ రీ సర్వేలో లోపాలను సరిదిద్ది రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలులను రైతులకు పంపిణీ చేయడంతో రైతులు ముఖాల్లో ఆనందాలు చూస్తున్నామని కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ పేర్కొన్నారు. ఈమేరకు కాజులూరు మండలం శీల గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో కూటమి ప్రభుత్వం నూతనంగా రాజముద్రతో తయారుచేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం జగన్ చిత్రపటాన్ని పాస్ పుస్తకాలపై ముద్రించి రైతులకు ఇవ్వడంతో రైతుల్లో అప్పట్లో ఆందోళన మొదలైందని పేర్కొన్నారు. దీంతో విషయం గ్రహించిన కూటమి ప్రభుత్వం ఏ విధమైన రాజకీయ నాయకులు చిత్రపటాలు ముద్రించకుండా కేవలం రాజ్యాంగ నిబంధన ప్రకారం రాజముద్రను మాత్రమే ముద్రించి ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇవ్వడంతో రైతులు ముఖాల్లో చిరునవ్వులు చూడడంతో పాటు తమ భూహక్కులపై ప్రభుత్వం భరోసా కల్పించిందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు . సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ కోమల వెంకటరమణ మాట్లాడుతూ రైతులకు రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం రైతులకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత కలిగించిందిని అన్నారు. గతంలో భూ సర్వేలో జరిగిన పొరపాట్ల కారణంగా పలువురు రైతులు తమ హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందనిప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వే ద్వారా కూటమి ప్రభుత్వం చేపట్టిన రికార్డుల సవర రైతులకు తిరిగి మనోధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతులకు భూమిపై స్పష్టమైన భరోసా లభిస్తుందన్నారు.రైతులకు అందజేసిన పాస్ పుస్తకాల్లో ఏవైనా తప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ చందన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి హేమా దేవి , విఆర్వో సాయి కుమార్, సర్వేయర్ కాశీ విశ్వనాథ్ . కూటమి నాయకులు ముమ్మిడి గోపయ్య,గారగా కొండలరావు, ముసలి సత్యన్నారాయణ, గుంటముక్కల కోటేశ్వరరావు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ జి డి ఆధ్వర్యంలో అయోడిన్ మీద అవగాహన కార్యక్రమం






మార్కాపురం జనవరి 8 (శ్రీ చక్ర)మార్కాపురంనిజాతీయ అయోడిన్ దినోత్సవమును పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు ఐ జి డి స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో అయోడిన్ మీద వయోజన బాలికలకు స్థానిక పాఠశాలలో అవగాహన కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ మరియు వారి సిబ్బంది అయోడిన్ యొక్క ప్రాముఖ్యతను దాని అవసరతలను గురించి మరియు ఉపయోగాల గురించి అయోడిన్ లేకపోవడం వల్ల కలిగే రుగ్మతలను గురించి నాటిక రూపంలో విద్యార్థులకు మరియు వయోజన బాలబాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థుల మేధస్సుకు అయోడిన్ ఎంత ప్రాముఖ్యమైన సూక్ష్మ పోషకమని విద్యార్థులందరికీ వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐజిడి స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది బాపట్ల దివ్య నారాయణమ్మ రంగలక్ష్మి వల్లూరమ్మ మరియు శ్రావణి లు పాల్గొన్నారు. మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని అనంతరం పోటీలు నిర్వహించి విజేతలైన వారికి ఐ జి డి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు బహుమతులను బహూకరించటం జరిగింది

## గ్రామ వికాసానికే వీబీ జి రామ్ జీ పథకం

### బిజెపి సీనియర్ నాయకులు ఆదర్శ్ కుమార్ నల్లపేట




హిందూపురం జనవరి08 పేదల సంక్షేమమే లక్ష్యంగా సమాజంలో ఆర్థిక అసమానతలను తగ్గించాలనే దృఢ సంకల్పంతో రూపుదిద్దుకున్న వీబీ జి రామ్ జీ పథకం నేడు ప్రజల జీవితాల్లో ఆశాజ్యోతి వెలిగిస్తోందని బీజేపీ సీనియర్ నాయకులు ఆదర్శ్ కుమార్ నల్లపేట పేర్కొన్నారు. ఆయన గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు కేవలం మాటలకే పరిమితమైన సంక్షేమం కాకుండా నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా ఈ పథకం అమలవుతుండడం అభినందనీయమన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువత, పేద కుటుంబాలు, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ పథకం రూపొందించబడిందని ఇది కేవలం ఒక పథకం కాదు ? సామాజిక న్యాయానికి నిదర్శనం. 2014 ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టి వదిలేసిన పరిస్థితుల్లో రామ్ జీ వంటి పథకాలు నిజమైన పాలన అంటే ఏమిటో చాటి చెబుతున్నాయి. ప్రజల డబ్బు ప్రజలకే ఉపయోగపడాలనే భావనకు ఇది సజీవ ఉదాహరణ. ఈ పథకం ద్వారా గ్రామీణ ఉపాధి పనులు 125 రోజులకు పెంచడం జరిగింది. అలాగే 15 రోజులకి వేతనాలు చెల్లించే విధంగా చట్టబద్ధమైన నిబంధనలు పొందుపరచడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన అభివృద్ధి పనులు గ్రామపంచాయతీ గ్రామసభల ద్వారా నిర్ణయించుకునే అధికారం పంచాయతీలకు చట్టం చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి కుటుంబం ముఖంలో కనిపిస్తున్న చిరునవ్వే, ఈ పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. రాజకీయ లాభాల కోసం కాకుండా, ప్రజల భవిష్యత్తు కోసం పనిచేసే విధానమే నిజమైన నాయకత్వమని రామ్ జీ పథకం నిరూపిస్తోంది. ఇలాంటి ప్రజా హిత పథకాలను మరింత విస్తృతంగా అమలు చేస్తూ, ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో నడవాలన్నదే నా ఆకాంక్ష యని అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించినందుకు ప్రియతమా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకు, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్కి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే ఈ పథకంపై ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు నమ్మకూడదని ఆదర్శ్ కుమార్ నల్లపేట పేర్కొన్నారు .

## భవిత కేంద్రంలో ఘనంగా స్టీఫెన్ హాకింగ్ పుట్టినరోజు వేడుకలు

హిందూపురం హిందూపురం పట్టణంలో ఉన్న భవిత కేంద్రంలో కరాటే మాస్టర్ రామచంద్ర ఆధ్వర్యంలో స్టీఫెన్ హాకింగ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రానికి వన్నె తెచ్చినటువంటి వ్యక్తి స్టీఫెన్ హాకింగ్ అని, ఆయన మోటార్ న్యూరో సంబంధించిన లోపంతో బాధపడుతున్న ఎంతో గొప్ప స్థాయికి చేరుకున్నారని, స్టీఫెన్ హాకింగ్ యొక్క జీవిత చరిత్రను పిల్లలకు ఆదర్శమని, దివ్యాంగులను చూసుకోవడం తల్లిదండ్రుల యొక్క మొదటి బాధ్యత అని, వారి అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం స్టీఫెన్ హాకింగ్ ఫోటోకి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించి, భవితా సెంటర్లోని దివ్యాంగ చిన్నారులకు విద్యాకు సంబంధించిన అన్ని రకాల వస్తువులు పిల్లలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గాబాయి దేశుముఖ్ పాఠశాల హెచ్.ఎం. సూర్యనారాయణ, ఐఆర్పిలు లలిత, నందిని, పిటిఐ రఘు, తల్లిదండ్రులు తది తరులు పాల్గొన్నారు.



## అబాకస్ పరీక్షల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ధ్రువపత్రాల ప్రదానం



హిందూపురం జనవరి 08 హిందూపురం పట్టణంలోని పైప్ లైన్ రోడ్డులో ఉన్న ఉషోదయ బాలాజీ పాఠశాలలో అబాకస్ పరీక్షలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ధ్రువపత్రాల ప్రదానం కార్యక్రమాన్ని ఉషోదయ పాఠశాలల కరస్పాండెంట్ శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన గురువారం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం మండలం విద్యాశాఖాధికారి డా.గంగప్ప మరియు ఎస్డీజీఎస్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డా. నాగేంద్ర కుమార్ హాజరై విద్యార్థులకు ధ్రువపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సకల విషయాలలో విజ్ఞానాన్ని ఆర్జించి,అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థులకు ఉపదేశించారు. విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే నీతి విషయాలను గ్రహించి, తల్లిదండ్రులు చెప్పే మాటలకు విలువనిచ్చి, చరవాణి ఉపయోగించకుండా పుస్తకాలు చదివి శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని ఆర్జించి విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాలలో రాణించి దేశ సేవలో పునీతులవ్వాలని విద్యార్థులకు సూచించారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణ అలవరచుకొని, విజ్ఞానాన్ని పెంపొందించుకొని, సకల కళలలో ఆరితేరాలని విద్యార్థులకు ఉపదేశించారు. అనంతరం అబాకస్ పరీక్షల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ బాలాజీ పాఠశాల ప్రిన్సిపాల్ రవీంద్రరెడ్డి మరియు గుడ్డంపల్లి నందు ఉన్న ఉషోదయ పాఠశాల ప్రిన్సిపాల్ శివరాం మరియు ఉపాధ్యాయి నీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



హిందూపురంజనవరి08ాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కార్యాలయం నందు గురువారం నియోజకవర్గంలోని 15 మందికి రూ.57లక్షల 80 వేలు విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే వ్యక్తిగతకార్యదర్శులుడాక్టర్ సురేంద్ర ,బాలాజీ,వీరయ్య మరియు పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ మరియునా యకులులబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు ,రాము మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ నారాయణరెడ్డి , వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ కుమార్, లీగల్ సెల్ శివశంకర్, ఆదినారాయణ, పూలకుంట సర్పంచ్ మంజునాథ, ఐ టీడీపీ రామాంజినేయులు, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్ సికమిషన్ కమిటీ సభ్యురాలు కి ఘన సన్మానం

లేపాక్షి లేపాక్షి మండలం లోని కల్లూరు రామాంజినమ్మ కు రాష్ట్ర ఎస్ సికమిషన్ కమిటీ మెంబెర్ గా ఎన్నికఅయినందున కోడిపల్లి పంచాయతి తరుపున రామాంజి నమ్మకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎంపిటిసి గంగాధర్ మాజీసర్పంచ్ జయకృష్ణ రెడ్డి బిసి సెల్ ఉపాధ్యక్షులు నాగరాజు మురళీశంకర్ రాజశేఖర్ రెడ్డి కంచిసముద్రం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్ర శేఖర్ గౌడ్, తిప్పరెడ్డి పంచాయతీ అధ్యక్షులు సతీష్ ల లక్ష్మీనారాయణ బాలు భాస్కర్ తదితరులు పాల్గోని ఘనంగా సన్మానించడం జరిగింది

# మున్సిపల్ ఎన్నికలకు ఇంకా ఆలస్యం...

విజయవాడ, జనవరి 8, తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. మున్సిపల్ ఎన్నికలకు అంతా రెడీ అవుతోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు కసరత్తు జరుగుతోంది. ఇదే టైమ్‌లో ఏపీలో కూడా లోకల్ బాడీ, మున్సిపల్ ఎలక్షన్స్‌కు వేగంగా అడుగులు పడ్డాయి. ఈ జనవరిలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు స్టేట్ ఈజీ సిద్ధమైంది.వార్డుల విభజన, ఓటర్ల జాబితా తయారీ స్పీడప్ చేసింది. కూటమి పార్టీలు కూడా ఎన్నికల వ్యూహాల్లో బిజీగా అయిపోయాయి. కట్ చేస్తే ఏపీలో లోకల్ బాడీ ఎన్నికలు, మున్సిపల్ పోల్స్ ఇప్పట్లో జరిగే పరిస్థితి లేదన్న టాక్ బయలుదేరింది. ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగుస్తుంది.మార్చిలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. కానీ అంతలోపే జనగణన స్టార్ట్ అవుతుంది. దీంతో పంచాయితీల విలీనం, విభజన..సేమ్‌టైమ్ మున్సిపాలిటీల విలీనం, విభజనకు అవకాశం లేకుండా పోతోంది. దీంతో ఏపీలో మున్సిపల్ ఎన్నికలు ఆలస్యం అవుతాయని అంటున్నారు.లేటెస్ట్ డెవలప్‌మెంట్ ప్రకారం జనగణన తర్వాతే ఏపీలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందట. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కూడా మున్సిపల్ ఎన్నికలపై స్పష్టత ఇచ్చేశారు. ఈ ఏడాది కేంద్రం జనగణన నిర్వహిస్తోంది. ఈ ప్రాసెస్ అంతా పూర్తి కావడానికి కనీసం ఆరు ఏడు నెలలు పడుతుందట.జనగణన మొత్తం పూర్తి అయి.. ఓ క్లారిటీ రావాలంటే ఏడాది సమయం పక్కా పడుతుందని..2026 డిసెంబర్ వరకు జనగణన మొత్తం పూర్తవుతుందని భావిస్తున్నారట. దాంతో జనగణన కంప్లీట్ అయ్యాకే ఆ వివరాలు అన్నీ చూసుకుని కొత్త డేటా ప్రకారం ఎన్నికలు పెట్టాలనేది కూటమి ప్రభుత్వం ఆలోచనగా చెబుతున్నారు. 2027 స్టార్టింగ్‌లో లోకల్ బాడీస్, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ఉందట ఏపీ సర్కార్.ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర 2011 జనాభా లెక్కల వివరాలే ఉన్నాయి. ఆ తర్వాత అయితే 2021లో కరోనా కారణంగా జనగణన జరగలేదు.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం జనగణనను చేయాలని డిసైడ్ అయింది. దీంతో ఏపీలో ఎన్నికలు వాయిదా పడతాయని అంటున్నారు. కొత్త లెక్కలతో సామాజిక సమీకరణలు కూడా చూసుకుని పూర్తి సమాచారంతో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రిజర్వేషన్ కూర్పు చేస్తారని చర్చ జరుగుతోంది.ఇక మార్చితో మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పాలక వర్గం గడువు ముగుస్తుంది. దాంతో పాలక మండళ్లు రద్దు అవుతాయి. అయితే తొమ్మిది నెలల నుంచి ఏడాది దాకా ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలోనే లోకల్ బాడీస్ పాలన సాగుతుందని అంటున్నారు. ఇక విజయవాడని గ్రేటర్‌గా మార్చాలనే ప్రతిపాదన ఉందట. తిరుపతి కార్పొరేషన్‌ను కూడా గ్రేటర్‌గా చేసే ఆలోచన ఉందంటున్నారు.ఈ డిమాండ్లపై కూడా జనగణన లెక్కలు వచ్చాక.. 2027లోనే ఓ అంచనాకు వస్తారని అంటున్నారు. ఫైనల్‌గా ఈ ఏడాదిలో మున్సిపల్ ఎన్నికలు అయితే ఉండవంటున్నారు. దాంతో ఇటు కూటమి పార్టీలకు..ఇటు వైసీపీకి స్థానిక వ్యూహాలు రచించేందుకు ఇంకో ఏడాది టైమ్ దొరికినట్లు అయింది.

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జనగణన తరువాత ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. దీంతో ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది జరిగే అవకాశం లేదని ప్రచారం మొదలైంది. 2027 ప్రథమార్థంలో జరుగుతాయని టాక్ నడుస్తోంది. కొద్దిరోజుల కిందట రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నీలం సాహ్ని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సన్నాహాలు ప్రారంభించారు. కానీ ఇప్పుడు జనగణన తెరపైకి రావడంతో.. అది పూర్తయిన తర్వాతే ఎన్నికలు అని స్పష్టమవుతోంది.

× 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ముందుగా పంచాయితీ ఎన్నికలు జరగగా.. తరువాత మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. చివరిగా మండల, జిల్లా ప్రాదేశికాలకు సంబంధించి ఎన్నికలు నిర్వహించారు.

× పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ఫిబ్రవరితో గడువు ముగియనుంది. అయితే ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించి.. తరువాత మిగతా ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది ప్రభుత్వం.

× మార్చి వరకు మున్సిపాలిటీలతోపాటు కార్పొరేషన్లకు గడువు ఉంది. జిల్లా పరిషత్తులకు అయితే జూన్ వరకు గడువు ఉంది.× ఏప్రిల్ నుంచి జనగణన ప్రారంభం కానుంది. అది కొలిక్కి రావాలంటే ఈ ఏడాది డిసెంబర్ పడుతుంది. అందుకే కొత్త జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి అనుకుంటే 2027 వరకు ఆగాల్సిందే.

× ప్రస్తుత జనాభా లెక్కలు 2011 వరకు మాత్రమే ఉన్నాయి.. ప్రతి పది సంవత్సరాలకు జరగాల్సిన జనగణన 2021లో కరోనా కారణంగా జరగలేదు. అందుకే ఇప్పుడు జనగణన పూర్తి చేసే పనిలో ఉంది కేంద్ర ప్రభుత్వం. ఒకవేళ పాత జనాభా లెక్కల ప్రకారం ఎన్నికలకు నిర్వహించాలి అంటే ముందుగా పంచాయతీలను పూర్తి చేస్తారు.

× అయితే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ఆర్థిక సంఘం నిధులతో పాటు ప్రత్యేక నిధులు వర్తించవు. అదే జరిగితే గ్రామాల్లో మౌలిక వసతులు నిలిచిపోతాయి. అది ప్రభుత్వానికి ఇబ్బంది కరం.

## ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ

నెల్లూరు, జనవరి 8, నెల్లూరు జిల్లా ఉదయగిరి టీడీపీలో అంతర్గత విభేదాలు పీక్ లెవల్‌కు చేరాయి. ఎమ్మెల్యే కాకర్ల సురేష్..మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు ఎన్నికలప్పటి నుంచే ఉప్పు-నిప్పుగా ఉంటున్నారట. తనను బద్నామ్ చేయాలన్నదే బొల్లినేని టార్గెట్ అంటూ ఎమ్మెల్యే రగిలిపోతున్నారు.అవకాశం దొరికితే అడ్డంగా బుక్ చేసి తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాసుకొని కూర్చున్నారని మండిపడుతున్నారు. గత ఎన్నికల్లో తనకు టికెట్ రాకుండా కుట్ర చేసిన నేతతో కలిసి బొల్లినేని..కొత్త జమ్మిక్కులకు తెరలేపారన్నది ఎమ్మెల్యే అలిగేషన్. అయితే ఇలాంటి వెన్నుపోటు రాజకీయాలకు భయపడేది లేదంటూ గట్టి రియాక్ట్ అవుతున్నారు ఎమ్మెల్యే.కుట్రలు చేస్తున్నదెవరైనా దూల తీరుస్తానంటూ వార్నింగ్‌లు ఇస్తున్నారు. మీ జాతకాలు తీసుకెళ్లి అధిష్టానం దగ్గర పెడతానంటూ హెచ్చరిస్తున్నారు. ఇలా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పొలిటికల్ ఫైట్ నడుస్తుండగానే..రీసెంట్‌గా ఈ ఎపిసోడ్‌లోకి ఓ లేడీ ఎంట్రీ ఇవ్వడం మరింత హాట్ టాపిక్‌గా మారింది. దీంతో ఇటు ఎమ్మెల్యే..ఇటు మాజీ ఎమ్మెల్యే..మధ్యలో లేడీ అన్నట్లుగా ఆసక్తికరంగా మారింది ఇష్యూ.గత ఎన్నికల్లో బొల్లినేని రామారావు ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడగా.. టికెట్ తెచ్చుకున్న కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుంచి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, బొల్లినేని రామారావు మధ్య అంతర్గతంగా గ్యాప్ నడుస్తూనే ఉందట. ఏదో ఒక ఘటనతో ఇద్దరి మధ్య అంతర్గత విభేదాలు అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయట.ఇటీవల ఉదయగిరి నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఆ పనులను ఇతర ప్రాంతాలకు చెందిన కాంట్రాక్టర్లకు అప్పగించారు ఎమ్మెల్యే. ఆ కాంట్రాక్టర్లను బొల్లినేని రామారావు వర్గం బెదిరించిందనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల అభివృద్ధిని అడ్డుకుంటే..తాటతీస్తా..! తొక్కుకుంటూ వెళ్తా..అంటూ..ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కామెంట్స్ చేశారట.బొల్లినేని రామారావును ఉద్దేశించే ఎమ్మెల్యేలా ఇలా మాట్లాడారన్న చర్చ ఉండనే ఉంది. అంతేకాదు గత ఎన్నికల్లో తనకు టికెట్ రాకుండా వ్యతిరేకంగా పనిచేసిన బొబ్బూరు వెంగళరావును..బొల్లినేని దగ్గర చేర్చుకుని కుట్రలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు ఎమ్మెల్యే.అయితే ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య విభేదాలు రచ్చకెక్కి చర్చకు దారితీస్తున్న వేళ..ఈ ఎపిసోడ్‌లోకి వెంగమాంబ అనే మహిళ ఎంట్రీ ఇచ్చింది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై ఆమె ఆరోపణలు చేసిన వీడియో వైరల్ అయింది. కాకర్ల సురేష్‌ను సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పించుమని అడిగితే..నీకు ఉద్యోగం కంటే రాజకీయాలే బాగా సూట్ అవుతాయని ఆశ కల్పించారని చెప్పింది.ఇప్పుడేమో పాలిటిక్స్ నీకెందుకు హ్యాపీగా వ్యాపారం చేసుకో అంటూ మోసం చేశారని వెంగమాంబ ఆరోపించింది. ఆమె ఆరోపణలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్..కొట్టి పారేశారు. కొందరు టీడీపీ నేతలే తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను పురమాయించి వీడియోలు చేయించి కుట్ర చేస్తున్నారని ఫైరయ్యారు. తనపై సొంత పార్టీ నేతలు చేస్తున్న కుట్రలను చంద్రబాబు, లోకేశ్ దృష్టికి తీసుకెళ్తానంటున్నారు.అంతేకాదు కొందరు తనను రెండున్నరేళ్లలో తిరిగి అమెరికా పంపుతానని వాట్సప్ స్టేటస్ పెట్టుకుంటున్నారని.. అది వాళ్ల వల్ల సాధ్యం కాదంటున్నారు కాకర్ల సురేష్. ఇక్కడే ఉంటా..కుట్రలు చేస్తున్న ఒక్కొక్కరి దూల తీరుస్తా..అంటూ హెచ్చరించారు. అయితే వెంగమాంబ అనే మహిళ ఆరోపణల వెనక మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, టీడీపీ నేత వెంగళరావులు ఉన్నారన్న గుసగుసలు కాక రేపుతున్నాయి. ఉదయగిరిలో తమ్ముళ్ల తగువకు అధిష్టానం ఎలా చెక్ పెడుతుందో చూడాలి మరి.

## టీడీపీ నేత దుగ్గిరాల ప్రభాకర్ కిడ్నాప్ కలకలం

గుడివాడ,గుడివాడలో టీడీపీ నాయకుడు దుగ్గిరాల ప్రభాకర్ కిడ్నాప్ ఉదంతం కలకలం రేపింది. బుధవారం అయన బైక్ పై మచిలీపట్నం వెళ్తుండగా దారి మధ్యలో దగ్గర ఆగంతకులు కిడ్నాప్ చేసారు. సాయంత్రం వరకు పొలాల్లో నిర్బంధించారు. బెదిరించి వదిలేయడంతో ప్రభాకర్ గుడివాడ ఆస్పత్రిలో చేరారు.

అగంతకులు కొట్టారంటూ గాయాలను మీడియాకు చూపించారయన. గతంలో లిక్కర్ గుడౌన్ వ్యవహారం లో మాజీ మంత్రి కొడాలి నానితో బాధితుడికి విబేధాలున్నాయని సమాచారం. ప్రభుత్వం మారిన తర్వాత అధికారులకి పిర్యాదులు చేసాడు. జరిగిన విషయాన్ని మీడియాతో మాట్లాడడానికి ప్రభాకర్ కుటుంబ సభ్యులు నిరాకరించారు.

## గ్రౌండ్ లెవెల్ లో ఏం జరుగుతుందో తెలుసా

విజయవాడ, జనవరి 8, కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత గ్రౌండ్ లెవెల్ రియాలిటీని చంద్రబాబుకు చేరకుండా కొందరు అడ్డుపడుతున్నారన్నవిమర్శలున్నాయి. తెలుగుదేశం పార్టీలో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్నది పార్టీ నాయకత్వానికి తెలియడం లేదా అంటే లేదనే సీనియర్ నేతలు అంటున్నారు. క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయిలో నియమించి నెలవారీ జీతాలు చెల్లించి పెట్టుకున్న వారు సయితం పెద్దగా యాక్టివ్ గా లేరని సాక్షాత్తూ గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెప్పడం పార్టీలో చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు, లోకేశ్ లు కేవలం కేంద్ర రాష్ట్ర పార్టీ కార్యాలయంలోని మూడో అంతస్తు నుంచి వచ్చే నివేదికలను చూసి సంబపరపడుతున్నారని, కానీ గ్రౌండ్ లెవెల్లో జరుగుతున్న విషయాన్ని తెలుసుకోలేకపోతున్నారని కొందరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే సోషల్ మీడియా వేదికగా బయటపెడుతున్నారు.దీంతో పాటు అధికారులు తీసుకుంటున్నారో.. లేక మంత్రుల నిర్ణయమో తెలియదు కానీ.. వైసీపీ నేతలకు, కాంట్రాక్టర్లకు పనులు బాగా ఈ కూటమి ప్రభుత్వంలో అవుతున్నాయన్న ఆవేదన కూడా కార్యకర్తల్లోనూ, నేతల్లోనూ ఉంది. ఆ విషయం కూడా తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియాలో పుంఖాను పుంఖాలుగా కథనాలు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ ఇప్పుడు టీడీపీ హయాంలో చేసిన పనులకు కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడాన్ని వారు అభ్యంతరం చెబుతున్నారు. అసలు ప్రభుత్వంలో ఏం జరుగుతుందన్నది చంద్రబాబుకు తెలిసి జరుగుతుందా? లేక తెలియక జరుగుతుందా? అని నెట్టింట్లో కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.ఇక తాజాగా తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమలకు వచ్చినప్పుడు వైసీపీ నేతలకు టీటీడీ అధికారులు ప్రత్యేక దర్శనాలు చేయించడం కూడా సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు ఫైర్ అవుతున్నారు. అసలు ప్రభుత్వంలో ఏం జరుగుతుంది? రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలు చంద్రబాబు, లోకేశ్ కు చేరకుండా ఎవరైనా అడ్డుపడుతున్నారా?అన్న అనుమానాలను కూడా వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు, లోకేశ్ లు క్యాడర్ కోసం, పార్టీ కోసం కష్టపడిన వారి కోసం నిచేస్తామంటుంటే అందుకు విరుద్ధంగా పనులు జరుగుతుండటం పట్ల కార్యకర్తలు, నేతల్లో అసంతృప్తి వ్యక్మవుతుంది. ఇప్పటికైనా చంద్రబాబు పాలనలో ఏం జరుగుతుందో సరి చూసుకోవాలంటూ కార్యకర్తలు కోరుతున్నారు.

## అచ్చెన్నకు షాక్....



విజయవాడ, జనవరి 8,ఆంధ్రప్రదేశ్ మంత్రి అచ్చెన్నాయుడుకు పార్టీ నాయకత్వం షాక్ ఇచ్చింది. ఆప్కాఫ్ ఛైర్మన్ రాంప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ మత్స్యకారుల ఫెడరేషన్ ఛైర్మన్ ఎన్నికలను మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలు సీరియస్ గా తీసుకున్నారు. అచ్చెన్నాయుడు కర్నూలు జిల్లాకు చెందిన నవీన్ పేరును ప్రతిపాదించారు. కొల్లు రవీంద్ర రాంప్రసాద్ కు మద్దతిచ్చారు. అయితే ఇరు వర్గాలు క్యాంప్ లను నిర్వహించడంతో పార్టీ నాయకత్వం దృష్టికి వచ్చింది.దీంతో తాము సూచించిన వారు మాత్రమే నామినేషన్ వేయాలని పార్టీ హైకమాండ్ సూచించింది. చివరకు ఆప్కాఫ్ ఛైర్మన్ గా రాంప్రసాద్ పేరును అధినాయకత్వం సూచించింది. దీంతో ఆయన ఒక్కరే నామినేషన్ వేశారు. రాంప్రసాద్ కడప జిల్లాకు చెందిన వారు. దీంతో అచ్చెన్నాయుడు మద్దతిచ్చిన నవీన్ నామినేషన్ వేయలేదు. పార్టీ హైకమాండ్ కొల్లు రవీంద్ర వైపు మొగ్గు చూపినట్లయింది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు చేసినట్లు సమాచారం. అయితే ఇందులో కీలకమైన విషయం ఏంటంటే మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడును కేబినెట్ నుంచి తప్పించాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. ఈ మేరకు పార్టీ వర్గాల్లో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అయితే అదే సమయంలో అచ్చెన్నాయుడుకు కీలకమైన పదవి ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు.అదీ పార్టీ పరంగా పదవి ఇచ్చేందుకు సిద్ధమయినట్లు తెలిసింది. అచ్చెన్నాయుడును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా చేయాలని చంద్రబాబు దాదాపుగా నిర్ణయించినట్లు తెలిసింది.అచ్చెన్నాయుడు సీనియర్ నేత. కొన్ని దశాబ్దాల నుంచి కింజారపు కుటుంబానికి టీడీపీతో అనుబంధం ఉంది. పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, లేనప్పటికీ ఆ కుటుంబం వేరే పార్టీ వైపు చూడలేదు. శ్రీకాకుళం జిల్లాలో మాత్రమే కాకుండా ఉత్తరాంధ్రలోనూ టీడీపీకి మంచి పట్టున్న ఫ్యామిలీగా కింజారపు కుటుంబానికి పేరుంది. ఇప్పటికీ కేంద్రమంత్రివర్గంలో ఉన్న రామ్మోహన్ నాయుడుపై చంద్రబాబుకు కాని, లోకేశ్ కు కాని సదాభిప్రాయం ఉంది. ముఖ్యంగా లోకేశ్ కు రామ్మోహన్ నాయుడు సన్నిహితుడు కావడంతో పాటు ఎర్రన్నాయుడు కుమారుడిగా ఆయనకు కేంద్ర మంత్రి పదవి దక్కింది. రామ్మోహన్ నాయుడు ఎప్పుడూ జిల్లా రాజకీయాల్లో కానీ, ఇతర విషయాల్లోనూ జోక్యం చేసుకోరన్న పేరుంది.కానీ అచ్చెన్నాయుడు మాత్రం ఈ దఫా అనేక నియోజకవర్గాల్లో వేలు పెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వివాదాలు కూడా చంద్రబాబుకు తలనొప్పిని తెచ్చిపెడుతున్నాయంటున్నారు. ఆప్కాఫ్ ఛైర్మన్ పదవి విషయంలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రల మధ్య వివాదం కూడా ఈ నిర్ణయానికి కారణమంటున్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడిని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని చేస్తే సామాజికవర్గం పరంగా బీసీలకు ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందని, ప్రస్తుత అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలున్నాయంటున్నారు. దానివల్ల అచ్చెన్నాయుడుకు కీలకమైన పదవి ఇచ్చినట్లవుతుందని చంద్రబాబు భావిస్తున్నారంటున్నారు. అదే సమయంలో భారీగా మంత్రివర్గంలో మార్పులు చేయాలని కూడా చంద్రబాబు నాయుడు భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. ఎవరు ఇన్ ? ఎవరు అవుట్ ? అన్నది ఇంకా క్లారిటీ రాకపోయినా విస్తరణలో మాత్రం అచ్చెన్నను కేబినెట్ నుంచి తొలగించి పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం.

## హైవేల నిర్మాణంలో 2 గిన్నిస్ రికార్డులు

కర్నూలు, జనవరి 8, ఏపీలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు నమోదయ్యాయి. ఈ విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. భారత జాతీయ రహదారుల సంస్థ, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన ఘనతను సాధించింది.బెంగళూరు- కడప- విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో భాగంగా, కేవలం 24 గంటల వ్యవధిలో నిరంతరాయంగా 28.95 లేన్-కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించి, 10,675 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీటును వేయడం ద్వారా రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సృష్టించింది. ప్రపంచస్థాయి రహదారి మౌలిక సదుపాయాలను నిర్మించాలనే భారత ప్రభుత్వ సంకల్పానికి మరియు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మార్గదర్శకత్వానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది.ఈ అసాధారణ విజయం ఇంజనీర్లు, కార్మికులు మరియు ఫీల్డ్ టీమ్‌ల అంకితభావంతో సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. ఎన్‌హెచ్‌ఏఐ నిర్దేశించిన అత్యంత కఠినమైన నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూనే ఈ రికార్డును నెలకొల్పడం విశేషం. ఇదే ఉత్సాహంతో జనవరి 11, 2026 నాటికి ఈ ప్రతిష్టాత్మక కారిడార్‌లోని ప్యాకేజీ 2, 3లలో మరో రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించేందుకు బృందం సిద్ధమవుతోంది. భారతదేశం నిర్మిస్తోంది.. ఆంధ్రప్రదేశ్ అందిస్తోంది అనే నినాదానికి ఈ ప్రాజెక్ట్ ఒక నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఆర్థిక కారిడార్ బెంగళూరు, విజయవాడ మధ్య ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించనుంది. ఇది రాయలసీమ మరియు కోస్తా ఆంధ్ర ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధికి కీలకం కానుంది. గతంలో మహారాష్ట్రలోని అమరావతి-అకోలా మధ్య 75 కిలోమీటర్ల సింగిల్ లేన్ రహదారిని 105 గంటల్లో నిర్మించి ఎన్‌హెచ్‌ఏఐ రికార్డు సృష్టించింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 24 గంటల్లోనే ఇంత భారీ స్థాయిలో కాంక్రీట్ వేయడం మరో మైలురాయి. ఇటువంటి భారీ పనుల కోసం పేవర్ మెషీన్స్, అత్యాధునిక 'బిటుమిన్ మిక్సింగ్ ప్లాంట్లను' ఉపయోగిస్తారు, ఇవి గంటకు వందల టన్నుల మెటీరియల్‌ను ప్రాసెస్ చేయగలవు.

## కేతిరెడ్డి ఆన్ ఫైర్...



అనంతపురం, జనవరి 8, ధర్మవరం రాజకీయం మరింత వేడెక్కనుంది. త్వరలోనే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే మళ్లీ గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని కేతిరెడ్డి మొదలుపెట్టనున్నారు. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి ధర్మవరంలో ఆయన తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై గతంలో అధికారలో ఉన్నప్పుడు కబ్జా ఆరోపణలు చేసినప్పటికీ వాటిని అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నిరూపించలేకపోయారని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అంటున్నారు. నిజానికి గత ఎన్నికల్లో తన ఓటమిని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తట్టుకోలేకపోయారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి అవసరాలు, సమస్యలను వెంటనే పరిష్కరించే తనను ఓడించారంటే తాను ఇప్పటికీ నమ్మలేకపోతున్నానంటున్నారు.అందుకే పార్టీ అధికారంలో కోల్పోయిన తర్వాత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఒకానొక దశలో వైసీపీ అధినేత జగన్ పై విమర్శలు చేయడానికి కూడా వెనుకాడలేదు. మద్యం విషయంలో తమ ప్రభుత్వం విఫలమయిందన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు కూడా తమకు అవకాశం లేదని చెప్పారు. సీఎంవోలో ధనుంజయ్ రెడ్డి వ్యవహార శైలిపై కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నాడు ధ్వజమెత్తారు. తాను ఉన్నది ఉన్నట్లు మాట్లాడతానని, తాను వైసీపీలోనే కొనసాగుతానని తర్వాత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వివరణ ఇచ్చారు. జగన్ కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను మర్చిపోవడం, వాలంటీర్లనే సర్వస్వంగా భావించడం ఈ దుస్థితికికారణమని కూడా కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు.అలాంటి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. కేతిరెడ్డి ఒకసారి కాంగ్రెస్ నుంచి మరొక సారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. రెండు సార్లు ఓటమి పాలయ్యారు. అయితే 2024 ఎన్నికల్లో ఓటమికి తాను కారణం కాదన్న ధోరణి ఆయనలో స్పష్టంగా ఇప్పటికీ కనిపిస్తుంది. తన నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధితో పాటు ప్రజలతో తాను మమేకమైన తీరు ఓటమి అసాధ్యమన్న భావనలోనే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉన్నారు. అందుకే మరొకసారి గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికలకు మూడేళ్ల ముందే ధర్మవరంలో తిరిగి గెలుపొంది తనపై వచ్చిన విమర్శలకు చెక్ పెట్టాలన్న యోచనలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉన్నట్లు కనపడుతుంది.

## ఇరుసుమండ బ్లో అవుట్ ఘటన

**ఓఎన్జీసీ అధికారులపై ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆసహనం**

అమలాపురంఅంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో జరిగిన ఓఎన్జీసీ బ్లో అవుట్ ఘటనపై రాజోలు ఎమ్మెల్యే దేవవరప్రసాద్ తీవ్రంగా స్పందించారు. ఓఎన్జీసీ అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిక్షేపాలు వెలికి తీయడానికి ముందు స్థానిక ప్రజలకు, ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. కోనసీమ ప్రజలకు తగిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా లక్కవరం ప్రాంతంలో స్థలం సిద్ధంగా ఉందని, అక్కడ 50 కోట్ల రూపాయల వ్యయంతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఓఎన్జీసీ నిర్మించి ఇవ్వాలని కోరారు. బ్లో అవుట్ ఘటన బుధవారం సాయంత్రానికి అదుపులోకి వచ్చిందని అధికారులు తెలిపారు.ఈ ఘటన వల్ల కలిగిన నష్టపరిహారం, రోడ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చును అంచనా వేస్తున్నామని వెల్లడించారు. ప్రస్తుతం బావికి కేవలం 10 మీటర్ల దూరంలోనే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇరుసుమండ, గుబ్బలపాలెం, చింతలపాలెం, లక్కవరం గ్రామాల ప్రజలతో ఎమ్మెల్యే దేవవరప్రసాద్ ప్రత్యక్షంగా మాట్లాడారు. సోమవారం బ్లో అవుట్ జరిగిన సమయంలో ఉదయం 11:30 నుంచి 12:30 గంటల వరకు గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారని, ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని పరుగులు తీశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

# మీకు తెలియకుండా మీరు చేసే ఈ పనులు మీ జీవితాన్ని పొడిగిస్తాయి... ఇలా కొనసాగించండి...



ప్రతి ఒక్కరికీ ఎక్కువ కాలం జీవించాలనే కోరిక తప్పకుండా ఉంటుంది. జీవితంలోని ప్రతి క్షణాన్ని పూర్తిగా ఆస్వాదించడానికి, జీవితాంతం వరకు మనం మన ప్రియమైనవారితో హృదయం కోరుకునే విధంగా ఎక్కువ సమయం గడపాలి. ఒక వ్యక్తి ఎంతకాలం జీవిస్తాడో ఎవరూ అంచనా వేయలేకపోయినా, ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించడం ద్వారా వారి ఆయుష్షును ఖచ్చితంగా పెంచుకోవచ్చు. రిజిస్టర్ చేసుకోండి,రూ.1000 విలువ చేసే అమెజాన్ వోచర్లు పొందండి ఆరోగ్యంగా ఉంటే ఎక్కువ కాలం జీవిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. దీర్ఘకాలిక అనారోగ్యం మరియు వయస్సు సంబంధిత వ్యాధులతో బాధపడే అవకాశాలు తగ్గుతాయి మరియు మీరు మీ జీవితాన్ని సంపూర్ణంగా జీవించగలరు. ప్రజలు తమ దీర్ఘాయువును పెంచుకోవడానికి అనేక ఆహారం మరియు వ్యాయామ విధానాలను కలిగి ఉంటారు. అయితే మీకు తెలియకుండా మీరు చేసే కొన్ని పనులు దీర్ఘాయువుకు సంబంధించినవి. అవి ఏమిటో మీరు ఈ పోస్ట్‌లో చూడవచ్చు. పర్వతంపై సమయం గడుపుతున్నారా పర్వతంపై సమయం గడుపుతున్నారా మీ బిజీ లైఫ్‌స్టైల్‌కు దూరంగా కొంత సమయం కేటాయించి పర్వతాలలో గడపండి. అధిక ఎత్తులో గడిపే వ్యక్తులు ఇతరులకన్నా ఎక్కువ కాలం జీవిస్తారని అధ్యయనాలు చెబుతున్నాయి. వీరికి గుండెపోటు వచ్చే ప్రమాదం తక్కువ మరియు అరుదుగా గుండె సమస్యలు వస్తాయి. సహజ సౌందర్యం, స్వచ్ఛమైన గాలి మరియు మంచినీరు మీ జీవితానికి చాలా సంవత్సరాలు జోడించింది. అంతేకాకుండా, పర్వతాలలో నివసించడం అనేది మరింత శారీరక శ్రమను సూచిస్తుంది, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి మంచిది. శీతాకాలంలో మీ పిల్లల రోగనిరోధక శక్తిని పెంచడానికి ఈ 9 ఆహారాలను మీ ఆహారంలో చేర్చండి!శీతాకాలంలో మీ పిల్లల రోగనిరోధక శక్తిని పెంచడానికి ఈ 9 ఆహారాలను మీ ఆహారంలో చేర్చండి! సామాజికంగా ఉండటం సామాజికంగా ఉండటం ఇతరులతో సాంఘికం చేయడం నిజంగా ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండటానికి సహాయపడుతుంది. ప్రియమైనవారితో సమయం గడపడం వల్ల మీ మనస్సు చురుకుగా ఉంటుంది మరియు అభిజ్ఞా ఉద్దీపనను ప్రేరేపిస్తుంది. ఒంటరిగా ఎక్కువ సమయం గడపడానికి ఇష్టపడే వారి కంటే ఇతరులతో సాంఘికంగా ఉండే వ్యక్తులకు దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం తక్కువ. కాబట్టి బయటకు వెళ్లి ప్రణాళికలు వేసుకోండి మరియు మీ జీవితాన్ని ఆనందించండి. మధుమేహ వ్యాధిగ్రస్తులు! ఈ పండు మరియు దాని ఆకు మీ రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుందా? లేదా?మధుమేహ వ్యాధిగ్రస్తులు! ఈ పండు మరియు దాని ఆకు మీ రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుందా? లేదా? లైంగిక సంపర్కం లైంగిక సంపర్కం మీ ఉద్వేగం మరియు ఆయుర్దాయం పరస్పరం సంబంధం కలిగి ఉంటాయి. అంటే, మీరు ఎంత గరిష్ట స్థాయికి చేరుకున్నారో, ఎక్కువ కాలం జీవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. భాగస్వామితో హస్తప్రయోగం లేదా భావప్రాప్తి, రెండూ మీ ఆరోగ్యానికి సమానంగా ప్రయోజనకరంగా ఉంటాయి. అంతే కాదు, సెక్స్ లేదా హస్త ప్రయోగం చేసుకోవడం మానసిక ఆరోగ్యానికి కూడా మంచిది. ఇది ఒత్తిడిని తగ్గించి సంతోషంగా ఉంచడంలో సహాయపడుతుంది. గర్భిణీ స్త్రీ వేడి నీటి ట్యాంక్ ఉపయోగించవచ్చా? అబార్షన్ చేయడం సాధ్యమేనా?గర్భిణీ స్త్రీ వేడి నీటి ట్యాంక్ ఉపయోగించవచ్చా? అబార్షన్ చేయడం సాధ్యమేనా? అతిగా నవ్వడం అతిగా నవ్వడం మీ ముఖంలో కఠినమైన మరియు తీవ్రమైన రూపం మీ పనిని చేయడానికి మీకు సహాయం చేస్తుంది, కానీ మీరు ఎక్కువ కాలం జీవించాలనుకుంటే, మరింత చిరునవ్వుతో ప్రయత్నించండి. నవ్వు ఒత్తిడిని తగ్గిస్తుంది, ఇది చివరికి కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తుంది మరియు దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కార్టిసాల్ రక్తపోటును పెంచుతుంది మరియు గుండె సమస్యలకు దారితీస్తుంది. నవ్వు అధిక రక్తపోటును తగ్గిస్తుంది మరియు ఎండార్ఫిన్‌లను పెంచుతుంది. నోటి పరిశుభ్రత నోటి పరిశుభ్రత మీ నోటి పరిశుభ్రతను పాటించడం వల్ల మీరు ఎక్కువ కాలం జీవించగలుగుతారు. ముఖ్యంగా స్పాంజ్‌లతో ఫ్లాసింగ్ చేయడం వల్ల ఎక్కువ కాలం మరియు ఆరోగ్యంగా జీవించవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. రెగ్యులర్ ఫ్లాసింగ్ మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ ముఖ్యమైన ఆచారాన్ని నివారించడం వల్ల దంతక్షయం మరియు దంతాల నష్టం వంటి దంత సమస్యలకు దారి తీస్తుంది మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు దోహదం చేస్తుంది. చాలా షాపింగ్ చాలా షాపింగ్ జర్నల్ ఆఫ్ ఎపిడెమియాలజీ అండ్ కమ్యూనిటీ హెల్త్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, తరచుగా షాపింగ్ చేసే వారికి మరణ ప్రమాదం 25 శాతం తక్కువగా ఉంటుంది. కానీ మీరు దుకాణానికి వెళ్లి వస్తువులను కొనుగోలు చేసినప్పుడు మాత్రమే ఇది పని చేస్తుంది. మీరు డెస్క్‌టాప్ వెనుక కూర్చుని మీ కార్డ్‌ని స్వైప్ చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను పొందలేరు. కాబట్టి, బయటకు వెళ్లి కొంత డబ్బు ఖర్చు చేయండి.

## వృద్ధాప్య చర్మ సంకేతాలను వదిలించుకోవడానికి ఈ 6 మూలికలను ఉపయోగించండి, మీరు చేతికి ఫలితాలు పొందుతారు!



వారి ముఖంలో వృద్ధాప్య ముద్ర ఎవరికీ అక్కర్లేదు. కానీ వయసు పెరిగే కొద్దీ చర్మంపై వృద్ధాప్య ముద్ర పడడం చాలా సాధారణం, మీరు కోరుకున్నప్పటికీ ఆపలేరు. మీరు పెద్దయ్యాక, మీ చర్మంపై ముడతలు మరియు సన్నని గీతలు కనిపిస్తాయి. అదనంగా, కాలుష్యం, సూర్యుని అతినీలలోహిత కిరణాలు మరియు అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అకాల వృద్ధాప్యానికి కారణమవుతాయి. మరియు, వృద్ధాప్య ముద్ర మన ముఖం యొక్క సహజ సౌందర్యాన్ని నాశనం చేస్తుంది. కాబట్టి దీన్ని వదిలించుకోవడానికి మేము మార్కెట్లో వివిధ రసాయన సంబంధిత ఉత్పత్తులను ఉపయోగిస్తాము. వీటిలో చాలా వరకు తాత్కాలిక అందాన్ని అందించినప్పటికీ, దీర్ఘకాలం ఉపయోగించడం వల్ల చర్మంపై దుష్ప్రభావం చూపుతుంది. రిజిస్టర్ చేసుకోండి,రూ.1000 విలువ చేసే అమెజాన్ వోచర్లు పొందండ చర్మం వృద్ధాప్య లక్షణాలను నివారించడానికి మరియు చర్మాన్ని పునరుద్ధరించడానికి, కొన్ని మూలికలు సరిపోతాయి! ఈ మూలికలు చర్మానికి అవసరమైన పోషకాలను కూడా అందిస్తాయి. కాబట్టి చర్మం ముడతలు మరియు ఫైన్ లైన్లను తొలగించడానికి ఏ మూలికలను ఉపయోగించాలో చూద్దాం. 1) తులసి 1) తులసి తులసి ఆకులు చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. ఇది చర్మం వృద్ధాప్య లక్షణాలను నివారిస్తుంది. అంతేకాకుండా, చర్మంపై అతినీలలోహిత కిరణాల హానికరమైన ప్రభావాలను మరియు కొల్లాజెన్ నష్టాన్ని నివారించడానికి కూడా ఇది సహాయపడుతుంది. ముందుగా తులసి ఆకులను వేడి నీటిలో నానబెట్టి మెత్తగా పేస్ట్ చేయాలి. తర్వాత ఆ పేస్ట్‌లో బీసన్ మరియు తేనె మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి. పొడిగా ఉన్నప్పుడు, నీటితో శుభ్రం చేసుకోండి. మీలో ఈ లక్షణం ఉంటే మీ కిడ్నీలో విషపూరితం ఎక్కువగా ఉందని అర్థం... వెంటనే శ్రద్ధ వహించండి!మీలో ఈ లక్షణం ఉంటే మీ కిడ్నీలో విషపూరితం ఎక్కువగా ఉందని అర్థం... వెంటనే శ్రద్ధ వహించండి! 2) దాల్చిన చెక్క 2) దాల్చిన చెక్క దాల్చినచెక్కలో యాంటీ ఏజింగ్ లక్షణాలు ఉన్నాయి, ఇది చర్మం యొక్క కొల్లాజెన్ విచ్ఛిన్నతను నివారించడంతో పాటు, చర్మం స్థితిస్థాపకత కోల్పోకుండా చేస్తుంది. దాల్చిన చెక్క పొడి, తేనె కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్‌ని ముఖం మొత్తానికి బాగా పట్టించి 10 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత కడగాలి. డ్రై-రఫ్ హెయిర్ మరియు చుండ్రు సమస్యలు తక్షణమే తగ్గుతాయి, కొబ్బరి నీళ్లను వాడండి!డ్రై-రఫ్ హెయిర్ మరియు చుండ్రు సమస్యలు తక్షణమే తగ్గుతాయి, కొబ్బరి నీళ్లను వాడండి! 3) అల్లం 3) అల్లం చర్మం యవ్వనాన్ని కాపాడడంలో అల్లం చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. ఇందులో అధిక స్థాయిలో యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇది వృద్ధాప్య సంకేతాలను నిరోధించడంలో సహాయపడుతుంది. దీన్ని ఉపయోగించాలంటే ముందుగా ఒక చిన్న అల్లం ముక్కను దంచి అందులో కొద్దిగా బ్రౌన్ షుగర్ మరియు ఆలివ్ ఆయిల్ వేయాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖమంతా రాసుకుని 10 నిమిషాల పాటు అలాగే ఉంచి తర్వాత కడిగేయాలి. ఈ రెండు పదార్థాలతో కలిపిన ఫేస్ మాస్క్ మొటిమలను నివారించడంలో మరియు మీ ముఖాన్ని ప్రకాశవంతం చేయడంలో సహాయపడుతుంది!ఈ రెండు పదార్థాలతో కలిపిన ఫేస్ మాస్క్ మొటిమలను నివారించడంలో మరియు మీ ముఖాన్ని ప్రకాశవంతం చేయడంలో సహాయపడుతుంది! 4) జింగో 4) జింగో చర్మంపై ముడతలను నివారించడంతో పాటు, జింగో సారం చర్మ ఆకృతిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. జింకో ఫేస్‌ప్యాక్‌ని సృష్టించండి మరియు ఉపయోగించండి మరియు మ్యాజిక్ చూడండి! ఈ ప్యాక్ చేయడానికి జింగో సారం, తేనె మరియు బెంటోనైట్ క్లే అవసరం. ఈ మూడు పదార్థాలను కలిపి మందపాటి పేస్ట్‌లా చేసి, ముఖం మొత్తానికి బాగా పట్టించి ఆరబెట్టండి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. 6) జిన్సెంగ్ 6) జిన్సెంగ్ ఈ మూలిక ప్రధానంగా చైనీస్ వైద్యంలో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. చర్మం యొక్క వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో మరియు చర్మాన్ని ఆరోగ్యంగా మార్చడంలో ఈ హెర్బ్ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ముందుగా ఒక టీస్పూన్ జిన్సెంగ్ పౌడర్‌ను ఒక కప్పు గోరువెచ్చని నీటిలో కలపండి. తర్వాత కాటన్ సహాయంతో ఈ మిశ్రమాన్ని ముఖమంతా అప్లై చేయాలి. ఇది రాత్రిపూట కూడా వర్తించవచ్చు. 6) పసుపు 6) పసుపు పసుపు చర్మానికి, ఆరోగ్యానికి, అన్నిటికీ గ్రేట్. ఇందులో యాంటీ ఏజింగ్ గుణాలు కూడా ఉన్నాయి. ఇందులోని కర్కుమిన్ సమ్మేళనం శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది మీ చర్మాన్ని వృద్ధాప్య సంకేతాల నుండి రక్షిస్తుంది. అర టీస్పూన్ పసుపు పొడి, ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక చుక్క లెమన్ ఎసెన్షియల్ ఆయిల్ బాగా కలపండి. దీన్ని ముఖానికి పట్టించి 10 నిమిషాల పాటు మసాజ్ చేయాలి. తర్వాత పొడిగా ఉంచి కడగాలి.



## మీలో ఈ లక్షణం ఉంటే మీ కిడ్నీలో విషపూరితం ఎక్కువగా ఉందని అర్థం... వెంటనే శ్రద్ధ వహించండి!

మూత్రపిండాలు మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో ఒకటి. శరీరంలోని వ్యర్థాలను ఫిల్టర్ చేసే బాధ్యత మన కిడ్నీలదే. శారీరక గాయం లేదా అధిక రక్తపోటు లేదా మధుమేహం వంటి పరిస్థితుల కారణంగా మూత్రపిండాలు దెబ్బతిన్నప్పుడు, అవి శరీరం నుండి విషాన్ని ఫిల్టర్ చేయలేవు, ఇది టాక్సిన్స్ ఏర్పడటానికి దారితీస్తుంది. రిజిస్టర్ చేసుకోండి,రూ.1000 విలువ చేసే అమెజాన్ వోచర్లు పొందండి మూత్రపిండాల నష్టం యొక్క లక్షణాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి మరియు ప్రారంభ సంవత్సరాల్లో గుర్తించబడవు. అందుకే దీనిని 'సైలెంట్ కిల్లర్' అని కూడా అంటారు. ఈ పోస్ట్‌లో మీరు కిడ్నీ పనిచేయకపోవడం యొక్క లక్షణాలు ఏమిటో చూడవచ్చు. ఉబ్బిన చీలమండలు మరియు పాదాలు ఉబ్బిన చీలమండలు మరియు పాదాలు పొత్తికడుపులోని రెండు బీన్ ఆకారపు అవయవాలు శరీరం నుండి వ్యర్థాలు మరియు అదనపు సోడియంను ఫిల్టర్ చేయడానికి సహాయపడతాయి. మూత్రపిండాలు సమర్థవంతంగా పనిచేయడంలో విఫలమైనప్పుడు, శరీరం సోడియంను నిలుపుకోవడం ప్రారంభిస్తుంది. ఇది చివరికి చీలమండ మరియు దవడ వాపుకు దారితీస్తుంది. ఈ పరిస్థితిని ఎడెమా అంటారు. కళ్ళు మరియు ముఖం వంటి శరీరంలోని ఇతర భాగాలలో వాపును గమనించవచ్చు, కానీ ఇది ప్రధానంగా చేతులు, చేతులు, కాళ్ళు మరియు చీలమండలను ప్రభావితం చేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు! ఈ పండు మరియు దాని ఆకు మీ రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుందా? లేదా?మధుమేహ వ్యాధిగ్రస్తులు! ఈ పండు మరియు దాని ఆకు మీ రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుందా? లేదా? బలహీనత మరియు అలసట బలహీనత మరియు అలసట ఎల్లప్పుడూ అలసటగా లేదా బలహీనంగా ఉండటం సాధారణంగా కాలేయ సమస్యకు తొలి సంకేతం. కిడ్నీ డిజార్డర్ తీవ్రతరం కావడంతో, ఒకరు మరింత బలహీనంగా మరియు అలసటగా అనిపించడం ప్రారంభిస్తారు. కొన్ని సాధారణ ఇంటి పనులు చేయడం లేదా కొద్ది దూరం నడవడం కూడా ఆ వ్యక్తికి భారంగా అనిపించవచ్చు. కిడ్నీ ఫెయిల్యూర్ వల్ల రక్తంలో టాక్సిన్స్ చేరడం వల్ల ఇది వస్తుంది. వృద్ధాప్య చర్మ సంకేతాలను వదిలించుకోవడానికి ఈ 6 మూలికలను ఉపయోగించండి, మీరు చేతికి ఫలితాలు పొందుతారు!వృద్ధాప్య చర్మ సంకేతాలను వదిలించుకోవడానికి ఈ 6 మూలికలను ఉపయోగించండి, మీరు చేతికి ఫలితాలు పొందుతారు! అనోరెక్సియా అనోరెక్సియా శరీరంలో టాక్సిన్స్ మరియు వ్యర్థాల పెరుగుదల ఆకలిని తగ్గిస్తుంది, చివరికి బరువు తగ్గడానికి దారితీస్తుంది. తక్కువ ఆకలికి మరొక కారణం ఉదయాన్నే వికారం మరియు వాంతులు. ఈ అనహ్యకరమైన అనుభూతులు మీకు ఆహారం పట్ల కొంచెం వ్యామోహాన్ని కలిగిస్తాయి. ఒక వ్యక్తి ఎప్పుడూ తిన్నట్లుగా మరియు ఏమీ తినకూడదనుకున్నట్లుగా సంతృప్తి చెందవచ్చు. ఇది ప్రమాదకరమైన సంకేతం కావచ్చు. 'ఒమిక్రాన్' మీకు ఊపిరాడకుండా చేస్తుందా? డాక్టర్లు ఏం చెబుతున్నారో తెలుసా?'ఒమిక్రాన్' మీకు ఊపిరాడకుండా చేస్తుందా? డాక్టర్లు ఏం



చెబుతున్నారో తెలుసా? మూత్రవిసర్జనలో మార్పు మూత్రవిసర్జనలో మార్పు సాధారణ ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 6-10 సార్లు మూత్ర విసర్జన చేస్తాడు. ఎక్కువ మూత్ర విసర్జన చేయడం కిడ్నీ దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. మూత్రపిండ సమస్యలు ఉన్న వ్యక్తి తక్కువ లేదా ఎక్కువ తరచుగా మూత్ర విసర్జన చేయవచ్చు. రెండు పరిస్థితులు మూత్రపిండాలను మరింత దెబ్బతీస్తాయి. కొంతమందికి వారి మూత్రంలో రక్తం లేదా అధికంగా కనిపించవచ్చు. దెబ్బతిన్న మూత్రపిండాలలోని రక్త కణాలు మూత్రంలో విసర్జించడం ప్రారంభించడం వల్ల ఇది సంభవిస్తుంది. పొడి మరియు దురద చర్మం పొడి మరియు దురద చర్మం పొడి మరియు దురద చర్మం మూత్రపిండ నష్టం యొక్క ఇతర లక్షణాలతో పాటు అధునాతన దశ మూత్రపిండ వ్యాధికి సంకేతం కావచ్చు. మూత్రపిండాలు శరీరం నుండి విషాన్ని బయటకు పంపలేనప్పుడు, అవి రక్తప్రవాహంలో పేరుకుపోయి దురద, పొడి మరియు దుర్వాసనతో కూడిన చర్మానికి దారితీసినప్పుడు ఇది సంభవిస్తుంది. కిడ్నీ సమస్యలు ఎముకల వ్యాధికి కూడా దారితీస్తాయి.

## ఈ రెండు పదార్థాలతో కలిపిన ఫేస్ మాస్క్ మొటిమలను నివారించడంలో మరియు మీ ముఖాన్ని ప్రకాశవంతం చేయడంలో సహాయపడుతుంది!

అందమైన మెరిసే చర్మం కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ, అన్ని చర్మాలు ఒకేలా ఉండవు. చర్మంలో రకరకాల సమస్యలు వస్తాయి. వాటిలో ఒకటి మొటిమలు. మొటిమలు అనేది మీ జుట్టు కుదుళ్లు చమురు మరియు చనిపోయిన చర్మ కణాలతో మూసుకుపోయినప్పుడు ఏర్పడే చర్మ పరిస్థితి. ఇది తెల్ల మచ్చలు, బ్లాక్ హెడ్స్ లేదా మొటిమలకు కారణమవుతుంది. మొటిమలు ముఖ్యంగా యుక్తవయస్కులకు తీవ్రమైన మానసిక పరిణామాలను కలిగిస్తాయి. అయితే ఇది అన్ని వయసుల వారిని ప్రభావితం చేస్తుంది. రిజిస్టర్ చేసుకోండి,రూ.1000 విలువ చేసే అమెజాన్ వోచర్లు పొందండి మొటిమలు మనలో చాలా మందికి బాధించే మరియు సమస్యాత్మకమైన సమస్య. మీకు తేలికపాటి మొటిమల వ్యాప్తి ఉంటే, మీరు దానితో పోరాడవచ్చు. మరియు మీరు రసాయన ఉత్పత్తులు లేకుండా కొన్ని సహజ నివారణల కోసం చూస్తున్నట్లయితే, ఈ కథనంలో మొటిమలను నియంత్రించడంలో సహాయపడే 2 సులభమైన ఫేస్ మాస్క్‌ల గురించి తెలుసుకోండి. మీరు సాధారణ మరియు సులభమైన పదార్థాలతో ఈ మాస్క్‌లను తయారు చేసుకోవచ్చు. పసుపు మరియు తేనె ఫేస్ మాస్క్ పసుపు మరియు తేనె ఫేస్ మాస్క్ అర టీస్పూన్ పసుపు మరియు ఒక టీస్పూన్ తేనె వేసి, మీరు మీ మొటిమలను నయం చేసే ఫేస్ మాస్క్‌ని తయారు చేసుకోవచ్చు. పసుపు సహజ యాంటీ ఇన్ఫ్లమేటరీ కాబట్టి, ఇది మంటను తగ్గిస్తుంది మరియు చర్మాన్ని నయం చేస్తుంది. తేనె విషయానికొస్తే, ఇది చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది మరియు సహజంగా యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది భవిష్యత్తులో మొటిమల వ్యాప్తికి వ్యతిరేకంగా పోరాడుతుంది. ఈ ఫేస్ మాస్క్‌ను ముఖానికి అప్లై చేసి 10-15 నిమిషాలు ఉంచి, ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. మీలో ఈ లక్షణం ఉంటే మీ కిడ్నీలో విషపూరితం ఎక్కువగా ఉందని అర్థం... వెంటనే శ్రద్ధ వహించండి!మీలో ఈ లక్షణం ఉంటే మీ కిడ్నీలో విషపూరితం ఎక్కువగా ఉందని అర్థం... వెంటనే శ్రద్ధ వహించండి! పసుపు ఉపయోగించండి పసుపు ఉపయోగించండి ప్రధానంగా కర్కుమిన్ అనే బయోలాజికల్ కాంపోనెంట్ కారణంగా పసుపు దాని ఆరోగ్య ప్రయోజనాలను పొందుతుంది. కర్కుమిన్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. పసుపు చర్మం కోసం అనేక ప్రయోజనకరమైన ఉపయోగాలు ఉన్నాయి. పసుపులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ భాగాలు చర్మానికి మెరుపును అందిస్తాయి. పసుపు మీ చర్మాన్ని దాని సహజ కాంతికి తిరిగి తీసుకురావడం ద్వారా పునరుజ్జీవింపజేస్తుంది. వృద్ధాప్య చర్మ సంకేతాలను వదిలించుకోవడానికి ఈ 6 మూలికలను ఉపయోగించండి, మీరు చేతికి ఫలితాలు పొందుతారు!వృద్ధాప్య చర్మ సంకేతాలను వదిలించుకోవడానికి ఈ 6 మూలికలను ఉపయోగించండి, మీరు చేతికి ఫలితాలు పొందుతారు! తేనెతో చర్మానికి ప్రయోజనాలు తేనెతో చర్మానికి ప్రయోజనాలు ప్రకృతిలో అత్యంత గౌరవనీయమైన చర్మ నివారణలలో తేనె ఒకటి. ఇందులోని యాంటీ బాక్టీరియల్ మరియు యాంటిసెప్టిక్ లక్షణాలు జిడ్డు మరియు మొటిమలకు గురయ్యే చర్మానికి మేలు చేస్తాయి. తేనె అనేది సహజమైన మాయిశ్చరైజర్, కాబట్టి ఇది చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. మీ చర్మాన్ని కాంతివంతం చేయడానికి తేనెను ఉపయోగించండి. డ్రై-రఫ్ హెయిర్ మరియు చుండ్రు సమస్యలు తక్షణమే తగ్గుతాయి, కొబ్బరి నీళ్లను వాడండి!డ్రై-రఫ్ హెయిర్ మరియు చుండ్రు సమస్యలు తక్షణమే తగ్గుతాయి, కొబ్బరి నీళ్లను వాడండి! వెల్లుల్లితో చర్మానికి ప్రయోజనాలు వెల్లుల్లితో చర్మానికి ప్రయోజనాలు వెల్లుల్లి మీకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే చర్మానికి ఏది మంచిదో మనలో చాలా మందికి తెలియదు. వెల్లుల్లిలో యాంటీ ఫంగల్, యాంటీ ఏజింగ్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు చర్మాన్ని మృదువుగా చేసే ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, ఇది మీ చర్మానికి సహజమైన కాంతిని ఇస్తుంది. ఇది చర్మం మరియు శరీరంలో యాంటీఆక్సిడెంట్ స్థాయిలను పెంచుతుందని కూడా అంటారు. పాలతో చర్మానికి ప్రయోజనాలు పాలతో చర్మానికి ప్రయోజనాలు పాలలో రెటినోల్ ఉంటుంది. ఇది తెలిసిన యాంటీ ఏజింగ్ మరియు చర్మాన్ని పునరుజ్జీవింపజేసే యాంటీఆక్సిడెంట్. అదనంగా, పాలలోని విటమిన్ డి యాంటీ ఇన్ఫ్లమేటరీ ఎఫెక్ట్స్ మరియు అతినీలలోహిత కిరణాల నుండి రక్షణ కారణంగా యాంటీ ఏజింగ్ విటమిన్. పాల ఉత్పత్తులు చాలా కాలంగా మొటిమలకు కారణమవుతున్నాయి.



# స్పోర్ట్స్ న్యూస్

## ఏంటి తమ్ముడు.. ఈ విధ్వంసం సరిపోతుందా? వైభవ్ బ్యాటింగ్‌కు అశ్విన్ ఫిదా!

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్‌కు మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఫిదా అయ్యాడు. సోషల్ మీడియా వేదికగా అతని బ్యాటింగ్ గణంకాలు ప్రస్తావిస్తూ ప్రశంసల జల్లు కురిపించాడు. ఏంటి తమ్మి.. ఈ విధ్వంసం సరిపోతుందా? లేక డోస్ పెంచుతావా? అని ట్వీట్ చేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.అండర్ 19 ప్రపంచకప్ ముందు సౌతాఫ్రికాతో జరిగిన యూత్ వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో 11, 68, 127 పరుగులతో రాణించాడు. ముఖ్యంగా మూడో యూత్ వన్డేలో 63





బంతుల్లోనే శతకం సాధించాడు. ఈ ఇన్నింగ్స్ ఫిదా అయిన అశ్విన్.. సోషల్ మీడియా వేదికగా అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. 14 ఏళ్ల వయసులోనే ఈ విధ్వంసం ఏంటని ఆశ్చర్యపోయాడు. ఐపీఎల్‌లో వైభవ్ విధ్వంసం చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు తెలిపాడు.'171(95), 50(26), 190(84), 68(24), 108×(61), 46(25) ఌ 127(74). గత 30 రోజుల్లో వైభవ్ సూర్యవంశీ దేశవాళీ, అండర్ 19 క్రికెట్‌లో సాధించిన స్కోర్లలో ఇవి కొన్ని మాత్రమే. ఏంటి తమ్ముడు? ఈ శాంపిల్ సరిపోతుందా? లేదా మరింత డోస్ పెంచబోతున్నావా? ఈ చిచ్చర పిడుగు 14 ఏళ్ల వయసులోనే ఎలా విధ్వంసం సృష్టిస్తున్నాడో మాటల్లో వర్ణించలేం.అప్‌కమింగ్ అండర్ 19 వరల్డ్ కప్‌లో అతను అందరి దృష్టిని ఆకర్షించబోతున్నాడు. ఐపీఎల్‌లో సంజూ శాంసన్ స్థానాన్ని భర్తీ చేస్తూ ఓపెనర్‌గా తన తొలి పూర్తి సీజన్ ఆడనున్నాడు. వచ్చే నాలుగు నెలల పాటు అతని ఆటను చూసేందుకు చాలా ఉత్సాహంగా ఉన్నాను.'అని అశ్విన్ ఎక్స్‌వేదికగా పేర్కొన్నాడు.గతేడాది ఐపీఎల్ చివరి సీజన్‌లో అరంగేట్రం చేసిన వైభవ్.. రాజస్థాన్ రాయల్స్ ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా అందిపుచ్చుకున్నాడు. గుజరాత్ టైటాన్స్‌పై సంచలన బ్యాటింగ్‌తో 35 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఐపీఎల్ 2026 కోసం ఈ కుర్రాడిని రాజస్థాన్ రాయల్స్ రూ. 1.10 కోట్లకు రిటైన్ చేసుకుంది. అతనిపై నమ్మకంతోనే సంజూ శాంసన్‌ను సీఎస్‌కేకు వదిలేసుకుంది.

## ఢిల్లీ క్యాపిటల్స్ బలాలు, బలహీనతలు.. తుది జట్టు అంచనా ఇదే!

వరుసగా మూడు సీజన్లలో తృటిలో చేజారిన వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) టైటిల్‌ను ఈ సారి ఎలాగైనా సాధించాలనే పట్టుదలతో ఢిల్లీ క్యాపిటల్స్ ఉంది. డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలం తర్వాత ఢిల్లీ కొత్తగా కనిపిస్తోంది. ముఖ్యంగా గత మూడు సీజన్లలో జట్టును ఫైనల్ చేర్చిన మెగ్ లానింగ్ జట్టుకు దూరం కాగా.. జెమీమా రోడ్రిగ్స్‌కు సారథ్య బాధ్యతలు దక్కాయి.శుక్రవారం ఈ మెగా లీగ్‌కు తెరలేవనుంది. ఢిల్లీ క్యాపిటల్స్ తమ తొలి మ్యాచ్‌ను శనివారం ముంబై ఇండియన్స్‌తో ఆడనుంది. ఈ లీగ్ నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ బలాలు, బలహీనతలు, కీలక ఆటగాళ్లు, తుది జట్టు కాంబినేషన్‌పై ఓ



లుక్కేద్దాం.షెఫాలీ వర్మ, లారా వోల్వార్ట్, కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్‌లతో ఢిల్లీ బ్యాటింగ్ ఆర్డర్ బలంగా ఉంది.స్నేహ్ రాణా, తెలుగు తేజం శ్రీచరణి, మిన్ను మణి, అలనా కింగ్‌లతో స్పిన్ విభాగం పటిష్ఠంగా కనిపిస్తోంది.చిఖఌ 2026: భీకరంగా ముంబై ఇండియన్స్.. తుది జట్టు అంచనా ఇదే!చిఖఌ 2026: భీకరంగా ముంబై ఇండియన్స్.. తుది జట్టు అంచనా ఇదే!ఢిల్లీ క్యాపిటల్స్ బలహీనతలుజట్టులో శిఖా పాండే వంటి మరో సీనియర్ దేశీయ పేసర్ లేకపోవడం లోటుగా కనిపిస్తోంది. కేవలం విదేశీ పేసర్లపైనే ఎక్కువ ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.వ్యక్తిగత కారణాలతో అన్నబెల్ సదర్లాండ్ ఈ సీజన్‌కు దూరంగా ఉంది. ఇది ఢిల్లీ క్యాపిటల్స్‌కు నష్టం చేయనుంది. డెత్ ఓవర్లలో ఆమె సేవలను జట్టు కోల్పోనుంది.వికెట్ కీపర్ ఎంపిక కూడా క్లిష్టంగా మారనుంది. లిజెల్ లీని ఆడిస్తే విదేశీ కోటాకు ఇబ్బంది అవుతుంది. తానియా భాటియాను తీసుకుంటే బ్యాటింగ్ డెప్త్ తగ్గే ఛాన్స్ ఉంది.కీలక ఆటగాళ్లుజెమీమా రోడ్రిగ్స్ , షెఫాలీ వర్మ, మారిజన్ కాప్, శ్రీ చరణి జట్టుకు కీలకం కానున్నారు. ఈ నలుగురు సత్తా చాటితే ఢిల్లీకి తిరుగుండదు.ఢిల్లీ క్యాపిటల్స్ తుది జట్టు (అంచనా)షెఫాలీ వర్మ, లారా వోల్వార్ట్, జెమీమా రోడ్రిగ్స్ (కెప్టెన్), మారిజన్ కాప్ (ఓవర్సీస్), షినెల్ హెన్రీ, నిక్కీ ప్రసాద్, తానియా భాటియా (వికెట్ కీపర్), స్నేహ్ రాణా, శ్రీచరణి, మిన్ను మణి, అలనా కింగ్ (ఓవర్సీస్) / నందని శర్మఢిల్లీ క్యాపిటల్స్ పూర్తి జట్టుజెమీమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, అన్నబెల్ సదర్లాండ్, మారిజన్నే కాప్, నికి పిఆర్సాద్, చినెల్ హెన్రీ, ఎన్. చరణి, లారా వోల్వార్ట్, స్నేహ్ రాణా, మిన్ను మణి, లిజెల్ లీ, తానియా భాటియా, నందిని శర్మ, దీయా యాదవ్, మమత మడివాళ, లూసీ హామిల్టన్.

## రూ.26.30 కోట్ల ఫ్లాట్ కొన్న రోహిత్ సతీమణి

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సతీమణి రితికా సజ్దే ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేశారు. ముంబైలోని ప్రభాదేవీ ప్రాంతంలో రూ.26.30 కోట్ల భారీ ధర పెట్టి ఈ ఫ్లాట్‌ను తీసుకున్నారు. ఈ ఫ్లాట్ విస్తీర్ణం 2,760 స్క్వేర్ ఫీట్ కాగా.. స్టాంప్ డ్యూటీ కింద రూ.1.31 కోట్లు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు రూ.30 వేలు చెల్లించారు. అజింక్యా డీవై పాటిల్, పుజా అజింక్యా పాటిల్ అనే వ్యక్తుల నుంచి ఈ ఫ్లాట్‌ను కొనుగోలు చేశారు.ప్రస్తుతం రోహిత్ శర్మ, రితికా సజ్దే నివాసం ఉంటున్న లగ్జరీ అహూజా టవర్స్‌లోనే ఈ ఫ్లాట్ ఉంది. రోహిత్ శర్మ దంపతులు కొన్నేళ్లుగా రియల్ఎస్టేట్‌లో భారీగా పెట్టబడులు పెడుతున్న విషయం తెలిసిందే.స్పోర్ట్స్ మేనేజర్‌గా రితికా..గతంలో రితికా సజ్దే 'కార్నర్‌స్టోన్ స్పోర్ట్ అండ్ ఎంటర్టైన్మెంట్'లో స్పోర్ట్స్ మేనేజర్‌గా పనిచేశారు. సదరు సంస్థ తరఫున ఆమె పలువురు ప్రముఖ అథ్లెట్ల ఎండార్స్‌మెంట్లు, బ్రాండ్ అసోసియేషన్లను పర్యవేక్షించారు. విరాట్ కోహ్లీ, యువరాజ్ సింగ్‌తో పాటు రోహిత్ శర్మకు మేనేజర్‌గా పనిచేశారు. రోహిత్ శర్మ దగ్గర పనిచేస్తున్నప్పుడే వారి మధ్య ప్రేమ చిగురించి పెళ్లికి దారి తీసింది. రోహిత్ శర్మతో పెళ్లి అయిన




తర్వాత ఆమె తన ప్రొఫెషనల్ కెరీర్‌ను వదులుకొని ఇంటికే పరిమితమయ్యారు.ముంబైలోని ప్రభాదేవి ప్రాంతం చాలా ఖరీదైన ప్రదేశం. వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖులు ఈ ప్రదేశంలో నివసిస్తుంటారు. లగ్జరీ హై-రైంజ్ అపార్ట్‌మెంట్లు, ప్రీమియం ఆఫీస్ స్పేస్‌లతో ప్రముఖ నివాస, వాణిజ్య ప్రాంతంగా మారింది.న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ కోసం రోహిత్ శర్మ సన్నదమవుతున్నాడు. ఇప్పటికే విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరఫున బరిలోకి దిగిన ఓ సెంచరీ బాదిన రోహిత్ శర్మ.. నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. అంతర్జాతీయ టీ20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్ మ్యాన్.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న రోహిత్.. ఫిట్‌నెస్ మెరుగుపరుచుకున్నాడు. ఏకంగా 10 కిలోలు తగ్గి ఫిట్‌గా తయారయ్యాడు.

## మైనర్ అథ్లెట్‌పై లైంగిక వేధింపులు.. జాతీయ షూటింగ్ కోచ్‌పై కేసు నమోదు



న్యూఢిల్లీ: జాతీయ షూటింగ్ కోచ్ అన్‌కుష్ భరద్వాజ్‌పై హర్యానా పోలీసులు కేసు నమోదు చేశారు. 17 ఏళ్ల జాతీయ స్థాయి షూటర్‌ను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫరీదాబాద్‌లో ఆ ఘటన జరిగినట్లు తెలుస్తున్నది. గత ఏడాది డిసెంబర్ 16న ఈ ఘటన జరిగింది. దక్షిణ ఢిల్లీలోని డాక్టర్ కర్నీ సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన పోటీల్లో ఆ అమ్మాయి పాల్గొన్నది. ఆ సమయంలో షూటర్‌ను వేధించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఫరీదాబాద్‌లోని సూరజ్‌కుండ్ ఏరియాలో ఉన్న హోటల్‌కు వచ్చి కలవాలని భరద్వాజ్ షూటర్‌ను అడిగినట్లు ఫిర్యాదులో తెలిపారు.తొలుత హోటల్ లాబీలో కలుసుకుందామని చెప్పాడు, ఆ తర్వాత రూమ్‌కు రమ్మన్నట్లు తెలిసింది. కెరీర్‌పై ఫోకస్ పెట్టేందుకు చర్చించాలని చెప్పి రూమ్‌కు తీసుకెళ్లినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకవేళ విషయాన్ని బయటకు చెబితే కెరీర్‌ను నాశనం చేస్తానని భరద్వాజ్ బెదిరించాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎన్ఐటీ ఫరీదాబాద్ వుమెన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 6 , బీఎన్ఎస్‌లోని సెక్షన్ 351(2) కింద కేసు పెట్టారు.

## శ్రీలంక బ్యాటింగ్ కోచ్‌గా విక్రమ్ రాథోడ్




కొలంబో: టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ ఇప్పుడు శ్రీలంక బ్యాటింగ్ కోచ్‌గా నియమితుయ్యాడు. ఫిబ్రవరి ఏడో తేదీ నుంచి జరిగే టీ20 వరల్డ్‌కప్‌లో శ్రీలంక జట్టుకు ఆయన కోచ్‌గా సేవలు అందించనున్నాడు. ఇండియా, శ్రీలంక వేదికల్లో వరల్డ్‌కప్ జరగనున్న విషయం తెలిసిందే. కన్సల్టన్సీ బేసిస్ ఆధారంగా విక్రమ్ రాథోడ్‌ను బ్యాటింగ్ కోచ్‌గా నియమిస్తున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. జనవరి 18వ తేదీన రాథోడ్ కొత్త బాధ్యతలను స్వీకరించనున్నాడు. అయితే వరల్డ్‌కప్ పూర్తి అయ్యే వరకు అంటే మార్చి 10వ తేదీ వరకు లంక జట్టుతోనే విక్రమ్ రాథోడ్ ఉండనున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో విక్రమ్ రాథోడ్ ఇండియా తరపున ఆరు టెస్టులు, ఏడు వన్డేలు ఆడాడు. 2019 సెప్టెంబర్ నుంచి 2024 జూలై వరకు భారత బ్యాటింగ్ కోచ్‌గా చేశారు. బీసీసీఐ లెవల్ 3 కోచ్‌గా కొనసాగారు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ సపోర్ట్ స్టాఫ్‌గా ఉన్నాడు.

## ఒకే ఓవర్‌లో 30 రన్స్ కొట్టిన సర్ఫరాజ్.. అయినా ఒక్క రన్ తేడాతో ఓడిన ముంబై



జైపూర్ : విజయ్ హజారే ట్రోఫీలో ఇవాళ ముంబై, పంజాబ్ మధ్య వన్డే మ్యాచ్ రసవత్తరంగా జరిగింది. ఉత్కంఠ భరిత మ్యాచ్‌లో ఒక్క రన్ తేడాతో పంజాబ్ విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ జట్టు కేవలం 216 పరుగులకే ఆలౌటైంది. అన్‌మోల్‌ప్రీత్, రమణ్‌దీప్ సింగ్‌లు హాఫ్ సెంచరీ చేశారు. అయితే స్వల్ప టార్గెట్‌తో బరిలోకి దిగిన ముంబై జట్టు అనూహ్య రీతిలో ఓటమి పాలైంది. ఒక్క పరుగు తేడాతో ఓడిపోయింది. కానీ ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌విజయ్ హజారే ట్రోఫీ వన్డే చరిత్రలో కొత్త రికార్డు నెలకొల్పాడు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసిన బ్యాటర్‌గా రికార్డును సొంతం చేసుకున్నాడు.గతంలో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ చేసిన బ్యాటర్ గా అతిత్ సేథ్ పేరిట ఉన్నది. ఆ బరోడా బ్యాటర్ 16 బంతుల్లో చత్తీస్‌ఘడ్‌పై అర్ధసెంచరీ చేశాడు. 2020-21 సీజన్‌లో ఆ రికార్డు నమోదు అయ్యింది. ఇవాళ పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో టాప్‌గేర్‌లో ఉన్న సర్ఫరాజ్ బౌలర్లను వణికించాడు. అభిషేక్ శర్మ వేసిన ఓ ఓవర్‌లో సర్ఫరాజ్ 30 రన్స్ రాబట్టాడు. అయితే 20 బంతుల్లో 62 రన్స్ చేసి సర్ఫరాజ్ ఔటయ్యాడు. అతని ఇన్నింగ్స్‌లో ఏడు ఫోర్లు, అయిదు సిక్సర్లు ఉన్నాయి. కానీ ఆ తర్వాత పకడ్బందీగా బౌలింగ్ చేసిన పంజాబీ జట్టు ముంబైని కట్టడి చేసింది. పంజాబీ బౌలర్లలో గురునూర్ బ్రార్, మయాంక్ మార్కండేలు చెరి నాలుగేసి వికెట్లు తీసుకున్నారు.

## తిలక్ వర్మకు సర్జరీ.. కివీస్‌తో టీ20 సిరీస్‌కు డౌటే!

న్యూఢిల్లీ: గజ్జల్లో తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న టీమిండియా బ్యాటర్ తిలక్ వర్మ సర్జరీ చేయించుకున్నాడు. దీని వల్ల అతను కివీస్‌తో జరిగే టీ20 సిరీస్‌కు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక టీ20 వరల్డ్‌కప్‌లోనూ అతను ఆరంభ మ్యాచ్‌లకు దూరం అయ్యే ఛాన్సు ఉన్నది. హైదరాబాద్ తరపున రాజ్‌కోట్‌లో విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న సమయంలో ఇండియన్ బ్యాటర్ తిలక్ వర్మకు గాయమైంది. అయితే నొప్పి తీవ్రంగా ఉన్నట్లు ఫిర్యాదు చేయడంతో అతన్ని వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లారు. గజ్జల్లో నొప్పి ఉన్నట్లు తిలక్ ఫిర్యాదు చేశాడని, అతన్ని గోకుల్ ఆస్పత్రికి తరలించామని, స్కానింగ్ ద్వారా కణజాలం చీలినట్లు గుర్తించామని, అందుకే తక్షణమే సర్జరీ చేసినట్లు బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు.స్పెషలిస్టు అభిప్రాయం తీసుకున్న తర్వాత సర్జరీకి వెళ్లినట్లు బీసీసీఐ అధికారి చెప్పారు. సర్జరీ సక్సెస్ అయ్యిందని, ప్రస్తుతం అతను బాగానే ఉన్నట్లు తెలిపారు. అయితే రికవరీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ ఇస్తుంటామన్నారు. సర్జరీ వల్ల తిలక్ వర్మ కివీస్‌తో జరిగే టీ20 సిరీస్‌కు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. జనవరి 21వ తేదీ నుంచి న్యూజిలాండ్‌తో టీ20 సరీస్ ప్రారంభంకానున్నది. ఆ తర్వాత జరిగే టీ20 వరల్డ్‌కప్ ప్రారంభ మ్యాచ్‌లకు కూడా అతను మిస్సయ్యే అవకాశాలు ఉన్నాయి.






# 'రాజా సాబ్' ఓవర్సీస్ హవా.. వేటకి ప్రభాస్ రెడీ!



టాలీవుడ్‌లో ఈసారి సంక్రాంతి చాలా డిఫరెంట్ గా ఉండబోతోంది. సంక్రాంతి కానుకగా విడుదలవుతున్న సినిమాలన్నీ కూడా వేటికవే డిఫరెంట్ జానర్స్. ఇక రాజాసాబ్ చిత్రంపై అటు అభిమానుల్లో, ఇటు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు ఉన్నాయి. పాన్ ఇండియా స్టార్‌గా తిరుగులేని ఇమేజ్ సంపాదించుకున్న ప్రభాస్ నుంచి వస్తున్న ఈ హారర్ కామెడీ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా గ్లోబల్ రిలీజ్ కోసం మేకర్స్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'రాజా సాబ్' ప్రభంజనం సృష్టించడానికి సిద్ధమవుతోంది. విదేశాల్లోని తెలుగు ఆడియన్స్ కోసం డిస్ట్రిబ్యూటర్లు భారీ ఎత్తున థియేటర్లను కేటాయించారు. ఇప్పటికే అక్కడ సినిమా సందడి మొదలవగా, లేటెస్ట్ గా విడుదలైన ఒక అప్‌డేట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అసలు విషయానికొస్తే.. ఓవర్సీస్ పంపిణీ సంస్థ 'ప్రత్యంగిర సినిమాస్' సినిమా విడుదలకు సంబంధించి కీలక సమాచారాన్ని వెల్లడించింది. విదేశాల్లోని అన్ని థియేటర్లకు సినిమా కంటెంట్‌తో పాటు డిజిటల్ కీస్ కూడా పంపించినట్లు స్పష్టం చేసింది. దీనివల్ల ఎక్కడా ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా ప్రీమియర్ షోలు సజావుగా సాగే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్ లొకేషన్లకు ఈరోజు కంటెంట్ చేరుకోగా, హార్డ్ డ్రైవ్ ద్వారా సినిమా ప్రదర్శించే చోట్లకు రేపు ఉదయానికల్లా డ్రైవ్‌లు చేరుతాయని పంపిణీ సంస్థ తెలిపింది. 'లాక్డ్ అండ్ లోడెడ్' అంటూ ఒక స్పెషల్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. దీంతో విదేశాల్లో సినిమా షోలకు ఉన్న లైన్ క్లియర్ అయిపోయినట్లేనని అర్థమవుతోంది. అమెరికాలో జనవరి 8న గ్రాండ్ ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి. దీనికోసం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి, టికెట్ సేల్స్ కూడా చాలా జోరుగా సాగుతున్నాయి. ప్రభాస్ వింటేజ్ లుక్స్, మారుతి కామెడీ టైమింగ్ సినిమాకి మెయిన్ ప్లస్ పాయింట్లుగా భావిస్తున్నారు. షోలు ప్రారంభం కావడానికి ఇంకా కొన్ని గంటలే సమయం ఉండటంతో ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఫైనల్ గా 'రాజా సాబ్' ఓవర్సీస్ రికార్డుల వేట మొదలుపెట్టడానికి సిద్ధమైపోయింది. మారుతి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం సంక్రాంతి రేసులో ఎంతటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి. ప్రపంచవ్యాప్తంగా జనవరి 9న థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమా ప్రభాస్ కెరీర్‌లో మరో బిగ్ హిట్ గా నిలుస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.



# ప్రమోషన్స్ లేకుండా గట్టేక్కేస్తాయా..?

సంక్రాంతి వచ్చేస్తుంది.. ఈ సంక్రాంతికి తెలుగులో ఒకేసారి ఐదు సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. సంక్రాంతి పండుగ వారం రోజుల హాలీడేస్ ని టార్గెట్ చేస్తూ ఈ ఐదు సినిమాలు వస్తున్నాయి. ఐతే ఈ సినిమాల రేంజ్ బాగానే ఉన్నా ప్రమోషన్స్ విషయంలో మాత్రం కాస్త వెనకడుగు కనిపిస్తుంది. పొంగల్ రేసులో ప్రభాస్ రాజా సాబ్, చిరంజీవి మన శంకర వరప్రసాద్, రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తితో పాటు నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు, శర్వానంద్ నారి నారి నడుమ మురారి సినిమాలు వస్తున్నాయి. ఆశించిన స్థాయిలో లేని సంక్రాంతి సినిమాల ప్రమోషన్స్.. అసలే ఫెస్టివల్ టైం అందులోనూ పోటీగా చాలా సినిమాలు వస్తున్నాయి. అలాంటి టైంలో ఒక సినిమాను మించి మరో సినిమా ప్రమోట్ చేయాలి. కానీ సంక్రాంతి సినిమాల ప్రమోషన్స్ మాత్రం ఆశించిన స్థాయిలో లేవని చెప్పొచ్చు. అందరిలో నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు సినిమా ప్రమోషన్స్ బాగా చేస్తున్నాడు నవీన్. సినిమా అంతా తన భుజాన వేసుకుని తీసుకొస్తున్నాడు. ఇక రవితేజ, శర్వానంద్ ఐతే ఇప్పటివరకు తమ సినిమా గురించి బయట ఒక్క ఇంటర్వ్యూ కూడా ఇవ్వలేదు. రాజా సాబ్ ఆల్రెడీ ప్రీ రిలీజ్ ఈవెంట్ చేసి ఎంచక్కా ప్రభాస్ ఫారిన్ వెళ్లాడు. మన శంకర వర ప్రసాద్ కోసం చిరంజీవి రంగంలో దిగాల్సి ఉంది. ఐతే సినిమా రిలీజ్ ముందు ఎంత బాగా ప్రమోట్ చేస్తే ఆడియన్స్ అంత ఎక్కువ ఎంగేజ్ ఉంటుంది. అలా కాకుండా వస్తే కచ్చితంగా రిజల్ట్ వేరేలా ఉంటుంది. సినిమా గురించి ఆడియన్స్ కి తెలిసేలా.. ఐతే తమ కంటెంట్ మీద నమ్మకంతో ప్రమోషన్స్ సోసోగా ఉన్నా ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తారన్న నమ్మకం నిజమే కానీ పోటీగా ఐదు సినిమాలు రేసులో



ఉన్నప్పుడు కచ్చితంగా సినిమా గురించి ఆడియన్స్ కి తెలిసేలా చేయాలి. సంక్రాంతికి తెలుగు ఆడియన్స్ ఎక్కువగా ఎంటర్టైన్మెంట్ సినిమాలను ఆదరిస్తారు. రాజా సాబ్ థ్రిల్లర్ తో వస్తున్నా అది కూడా అందరినీ నవ్విస్తుందట. సో ఈసారి సంక్రాంతికి ఆడియన్స్ ని ఎవరు ఎక్కువ ఎంటర్టైన్ చేస్తారో వాళ్లదే విజయం వరిస్తుంది అన్నమాట. ఐతే రాజా సాబ్ ఆల్రెడీ రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆ సినిమాకు ప్రభాస్ ఇంటర్వ్యూస్ ఆశించిన ఫ్యాన్స్ కి నిరాశ తప్పలేదు. ఐతే ఎం.ఎస్.జి కోసం చిరంజీవి మాత్రం ప్రింట్, ఎలెక్ట్రానిక్, సోషల్ మీడియా ఇలా అన్నిటికీ ఇంటర్వ్యూస్ ఇచ్చే ప్లానింగ్ ఉందట. రవితేజ, శర్వానంద్ అయితే ఇంకా ప్రమోషన్స్ మొదలు పెట్టలేదు. నవీన్ ఆల్రెడీ సోలో ప్రమోషన్స్ తో అనగనగా ఒక రాజు సినిమాకు బూస్టింగ్ ఇస్తున్నాడు. సంక్రాంతి సినిమాల ప్రమోషన్స్ డల్ గానే ఉన్నా ఆ సినిమాల బాక్సాఫీస్ జోష్ ఎలా ఉంటుందో చూడాలి. ఐతే పొంగల్ ఫైట్ లో వస్తున్న ప్రతి సినిమా తమ సినిమా మీద సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఐదు సినిమాల రిలీజ్ లో మాక్సిమం సినిమాలు సక్సెస్ అయితే ఇండస్ట్రీకి ఎంతో మేలు జరుగుతుందని చెప్పొచ్చు.

# అందుకే పవన్ కళ్యాణ్ సినిమాను వదులుకున్నా

ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరు చేయడం, ఒకరి నుంచి చేజారి మరొకరి చేతుల్లోకి ఆ ప్రాజెక్టు వెళ్లడాలు చాలానే చూశాం. అయితే ఆ విషయాలు వెంటనే బయటకు రాకపోయినా సందర్భానుసారంగా కొన్నిసార్లు అనుకోకుండా బయటకు వచ్చేస్తాయి. ఇప్పుడు అలాంటి ఓ విషయమే బయటకు వచ్చింది. గాంఢీవ దారి అర్జున, ఏజెంట్ సినిమాల్లో నటించిన సాక్షి వైద్య విషయంలో కూడా అదే జరిగింది. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ లో ఓ కీలక పాత్ర కోసం మేకర్స్ తనను సంప్రదించారని, తర్వాత కొన్ని కారణాల వల్ల తాను ఆ సినిమాను వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. కానీ మీడియాలో ఈ విషయాన్ని తన గత సినిమాలు ఫ్లాపవడంతోనే ఆమెను ఈ సినిమా నుంచి తప్పించారని రాశారని చెప్పుకొచ్చారు. నారీ నారీ నడుమ మురారిలో శర్వాకు జోడీగా.. కాగా ప్రస్తుతం సాక్షి వైద్య ప్రస్తుతం నారీ నారీ నడుమ మురారి మూవీలో శర్వానంద్ కు జోడీగా నటించారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటున్న సాక్షి ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ విషయంలో తనపై వచ్చిన రూమర్లపై స్పందించి, దానిపై అందరికీ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. అవేవీ పట్టించుకోను ఉస్తాద్ భగత్‌సింగ్ లో కీలక



పాత్ర కోసం తనకు అవకాశమొచ్చిన మాట నిజమేనని, కానీ అదే టైమ్ లో తన ఫ్యామిలీ ఎమర్జెన్సీ వల్ల వేరే ఊరు వెళ్లాల్సి వచ్చిందని, సరిగ్గా అప్పుడే మూవీ టీమ్ రేపటి నుంచి షూటింగ్ స్టార్ట్ చేస్తున్నట్టు చెప్పడంతో డేట్స్ అడ్జస్ట్ చేయలేక ఆ ప్రాజెక్టును వదులుకున్నట్టు తెలిపారు. అయితే ఈ సినిమాను చేయకపోవడంపై వచ్చిన వార్తల్ని తాను పట్టించుకోనని, తన పని తాను చేసుకుంటూ పోతానని, అవేవీ తనను ప్రభావితం చేయలేవని ఆమె చెప్పారు.

# సింపుల్‌గా క్లాస్ తీస్కున్న అనసూయ



సీనియర్ యాంకర్‌గా, నటిగా అనసూయ భరద్వాజ్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బుల్లితెర వెండి తెర రెండు చోట్లా రాణిస్తున్న నటి. ముఖ్యంగా హీరోయిన్ ఓరియెంటెడ్ (లేడీ ఓరియెంటెడ్) సినిమాలతోను అనసూయ మెప్పించారు. ఇటీవల వరుసగా పలువురు అగ్ర హీరోల సినిమాల్లో క్యారెక్టర్ నటిగా కనిపిస్తూ, అందరి మన్ననలు పొందారు అనసూయ గతంలో 'కథనం' అనే చిత్రంలో నాయికగా నటించింది. తదుపరి మరికొన్ని పవర్‌ఫుల్ పాత్రలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫ్లాష్ బ్యాక్ అనే చిత్రంలో అనసూయ ఒక పవర్‌ఫుల్ అండ్ బోల్డ్ పాత్రలో నటిస్తున్నారు. ప్రభుదేవా - రెజినా కసాండ్రాతో కలిసి ఆమె నటించిన ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఓటీటీల కోసం రూపొందుతున్న ఓ రెండు వెబ్ సిరీస్ లలోను అనసూయ నటిస్తోంది. ఇవి నాయికా ప్రధాన క్రైమ్ థ్రిల్లర్లు. ఇటీవల 'పుష్ప 2: ది రూల్' చిత్రంలో అత్యంత ప్రభావం చూపే పాత్ర 'దాక్షాయణి'గా నటించింది. దాక్షాయని మోస్ట్ పవర్‌ఫుల్ పాత్రతో మెప్పించారు. అనసూయ సోషల్ మీడియాలో వచ్చే విమర్శలను సైతం లెక్కచేయక తన దారిలో తాను దూసుకుపోతూ ముక్కుసూటి మనిషిగా గుర్తింపు పొందారు. ఇటీవల నటుడు శివాజీతో ఎపిసోడ్స్ లో అనసూయ తీవ్రమైన ఉద్వేగంతో స్పందించారు. తాను కూడా హీరోయిన్ గా నటించాను! అని అనసూయ చేసిన వ్యాఖ్యలకు సోషల్ మీడియాల్లో కౌంటర్లు పడుతున్నాయి. దీనికి అనసూయ క్లాస్ తీస్కుంటూ నిజమైన హీరోయిన్ ఎలా ఉండాలో కూడా చెప్పారు. సత్యం మాట్లాడే ధైర్యం.. సొంత దారిలో నడవడం.. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండటం నిజమైన హీరోయిన్ లక్షణాలు అని విశ్లేషించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. నటుడు శివాజీతో ఎపిసోడ్ లో అనసూయపై చాలా ట్రోలింగ్ జరిగింది. కొన్నిసార్లు ఈ ట్రోలింగ్ ఏ రేంజుకు చేరిపోయింది! అంటే అనసూయ ఆల్మోస్ట్ ఎమోషనల్ అయిపోయి కన్నీటిని ఆపుకోవాల్సిన దుస్థితి కూడా వచ్చింది. ఒక బలమైన వ్యక్తిత్వం ఉన్న మహిళగా అనసూయ ట్రోలర్స్ పనిని ఖండించారు.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**